


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 79 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ గురువారం 28 నవంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-




# ఏ పాపం తెలీదు

## అదానీ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ/అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** తనపై వస్తున్న ఆరోపణలు, అమెరికాలో నమోదైన కేసుల వ్యవహారంతో ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతం అదానీ ఉక్కిరిబిక్కిరికి గురవుతున్న విషయం తెలిసిందే. ఒకవైపు పార్లమెంటు కూడా ఈ వ్యవహారంపై స్తంభిస్తోంది. ఇక, బయట కూడా రాజకీయంగా తీవ్ర విమర్శలు, వాదనలు, ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఒకసారి దీనిపై అదానీ గ్రూపు సంస్థలు స్పందించాయి. తమ కు ఎలాంటి పాపం తెలియదని చెప్పాయి. అయినప్పటికీ ఈ దుమారానికి ఎక్కడా బ్రేకులు పడడం లేదు. మరింత పెరుగుతున్న పరిస్థితి కనిపి స్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా బుధవారం మరోసారి అదానీ గ్రూప్‌నకు చెందిన గ్రీన్ ఎనర్జీ సంస్థ స్టాక్ ఎక్సేంజ్‌కు లేఖ రాసింది. తమ గ్రూపుపై దుష్ప్రచారం జరుగుతోందని, ఓ వర్గం మీడియా మిగతా 2



### రాష్ట్ర అభివృద్ధికి సహకారాన్ని

# అందించండి

## ప్రధాని మోడీతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ భేటీ...

### జలజీవన్‌మిషన్ అమలుకు నిధులు సమకూర్చాలంటూ వినతి

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అంటే ప్రధాని మోడీకి ఎంత అభిమానం అనేది తెలిసిన విషయమే. వీరిద్దరూ కలుసుకున్నప్పటి ఫోటోలు, వీడియోలు చూసిన ఎవరికైనా ఈ విషయం మిగతా 2

# ఈవీఎంలపై 'ఇండియా' పోరు!



### మరో జోడోయాత్రలా ఉద్యమం

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఇటీవలే మహారాష్ట్ర, జార?ండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. రెండు రాష్ట్రాల్లోనూ ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని ఆ కూటమి ఎన్నో ఆశలు పెట్టుకుంది. కానీ మిగతా 2

# ఇండియా శత్రువులకు ట్రంప్ దమ్కీ



### ఆ రెండు దేశాలకు ఇక చుక్కలే

**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్ష ఎన్నికలు ముగిశాయి. డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించారు. తన టీమ్ కూర్పును కూడా దాదాపు పూర్తి చేశారు. తాను అధికారం చేపట్టిన తర్వాత తీసుకోబోయే చర్యల గురించి కూడా కొన్ని ప్రకటనలు మిగతా 2

### మతం మారితే

# రిజర్వేషన్లు కట్

### సుప్రీంకోర్టు సంచలనం



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** మతం మారడంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. రిజర్వేషన్ల కోసం మతం మార్చుకోవడం రాజ్యాంగాన్ని మోసగించడమేనని తేల్చిచెప్పింది. దీంతో ఉద్యోగాల రిజర్వేషన్ల కోసం మతం వారికి తీర్పు ఝలక్ ఇచ్చినట్లయింది. హిందూ మతంలో ఉండి వివక్ష ఎదుర్కొంటున్న వెనుకబడిన, అణగారిన కులాలకు చెందిన వారి ఉన్నతి కోసం రిజర్వేషన్లను ప్రవేశపెట్టారు. వారి కట్టుబాట్లు, వారి ఆచార వ్యవహారాల మిగతా 2

# వారంతా జైలుకు వెళ్లడం ఖాయం

### సీఐడీ రిటైర్డ్ ఏఎస్పీ విజయ్ పాల్ అరెస్ట్‌పై రఘురామరాజు ఆనందం

### విజయ్‌పాల్‌కు 14 రోజుల రిమాండ్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు గతంలో వైసీపీ ఎంపీగా ఉండగా ఆయన్ను చిత్రహింసలకు గురిచేశారనే వ్యవహారం తీవ్ర చర్చనీయాంశం అయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ వ్యవహారంపై కేసులు, విచారణలు జరుగుతున్నాయని అంటున్నారు. ఈ సమయంలో రిటైర్డ్ ఏఎస్పీ విజయ్ పాల్ ను అరెస్ట్ చేశారు. రఘురామను చిత్రహింసలకు గురిచేసిన కేసులో సీఐడీ రిటైర్డ్ ఏఎస్పీ విజయ్ పాల్ ను పోలీసులు మంగళవారం రాత్రి అరెస్ట్ చేశారు. మంగళవారం ఉదయం విజయ్ పాల్.. ఒంగోలు లోని జిల్లా పోలీసు మిగతా 2

# వారికి సంక్షేమపథకాలు కట్!

### రంగంలోకి ఈగిల్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణ కోసం, గంజాయిని పూర్తిగా రూపుమాపడం కోసం యుద్ధం ప్రకటించింది. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ ను పూర్తిస్థాయిలో నియంత్రణ చేయాలని అందుకు మిగతా 2

### సంగీత పాల్ అధ్యక్షతన

# నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ సమావేశం



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ :** మండపేట పెద్ద కాలువ వంతెన వద్ద ఉన్న ఏసుక్రీస్తు మహిమ ఆవరణం చర్చిలో బుధవారం సంగీత పాల్ అధ్యక్షతన నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ ఫౌండర్ ప్రెసిడెంట్ శ్యామ్ పాల్ , నార్త్ ఈస్ట్ ఇంచార్జ్ నందకుమార్ గురుంగ,

### కాకినాడ యాంకరేజ్ పోర్ట్‌ని

# ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**కాకినాడ పోర్ట్, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ యాంకరేజి పోర్ట్ ద్వారా పీడీఎస్ బియ్యం అక్రమంగా విదేశాలకు తరలి పోకుండా నిరోధించేందుకు పటిష్టమైన నిఘా, నిశితమైన తనిఖీ వ్యవస్థలను ఏర్పాటు చేసామని జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి తెలిపారు. కాకినాడ యాంకరేజ్ పోర్టు నుంచి విదేశాలకు

### కూటమిలో

# కుమ్ములాట !

### కూటమిలో కుమ్ములాట..!



**కడప, విశ్వంవాయిస్ న్యూస్ :** బూడిద కోసం ఎవరైనా తన్నుకుంటారా? ఎక్కడైనా ఆధిపత్య ధోరణి ఉంటుందా? అంటే.. ఉండదనే చెబుతారు సహజంగా! కానీ, రోజుకు 5 లక్షల మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## సరైన సమయంలో

ఒకవైపు రాజ్యాంగంపై దాడి చేస్తూ, మరోవైపు తామే దాని పరిరక్షకులమని చెప్పుకుంటూ దేశ ప్రజల్లో మితవాద శక్తులు అయోమయాన్ని సృష్టిస్తున్న వేళ రాజ్యాంగ పీఠికలో సెక్యులర్, సోషలిస్టు పదాల వినియోగంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తాజా తీర్పు చారిత్రాత్మకమైనది. ఈ తీర్పుతో మతవాద, మితవాద శక్తుల బండారాన్ని మరోసారి దేశ ప్రజల ముందు అత్యున్నత న్యాయస్థానం బట్టబయలు చేసింది. దేశ ప్రజలందరి స్వేచ్ఛకు, భద్రతకు, గౌరవప్రదమైన జీవనానికి పూచీ ఇచ్చే ఈ పదాల వినియోగంపై అభ్యంతరాలు అర్ధరహితమని తేల్చిచెప్పింది. రాజ్యాంగ వజ్రోత్సవాలకు ఒక్క రోజు ముందు అత్యున్నత న్యాయస్థానం ఈ తీర్పును ప్రకటించింది. అయితే, నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అట్టహాసంగా నిర్వహించిన వజ్రోత్సవాల్లో సుప్రీం తీర్పు ఊసు నామమాత్రంగా కూడా లేకపోవడం, ఆ స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లే సంకల్పం కొంచెం కూడా కనిపించకపోవడం గమనార్హం.దేశ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చిన సందేశంలోగానీ, సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ నిర్వహించిన కార్యక్రమంలో మోడీ చేసిన ప్రసంగంలోగాని ఈ అంశాన్ని ప్రస్తావించకపోవడం యాదృచ్ఛికం కాదు. కీలకమైన ఈ అంశంపై బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌ల వైఖరికి, రాజ్యాంగానికి, దేశ ప్రజలకు పొంచి ఉన్న ముప్పునకు ఈ మౌనాన్ని సంకేతంగానే భావించాలి. నిజానికి రాజ్యాంగ పీఠికలోని 'లౌకిక..సోషలిస్టు' పదాలపై మితవాద శక్తుల దాడి ఇప్పటిది కాదు. అలాగే ఈ పదాల వినియోగాన్ని ప్రశ్నించే ప్రయత్నాలను సుప్రీంకోర్టు తిరస్కరించడమూ కొత్త కాదు. పీఠికను సవరించే హక్కు కేంద్ర ప్రభుత్వానికి లేదంటూ రాజ్యసభ మాజీ సభ్యుడు సుబ్రమణ్య స్వామి, న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ విడివిడిగా దాఖలు చేసిన పిటిషన్లను ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ ధర్మాసనం తోసిపుచ్చింది. పార్లమెంటుకు ఉన్న రాజ్యాంగ సవరణ అధికారం ప్రవేశికకు కూడా వర్తిస్తుందని స్పష్టం చేసింది. మన రాజ్యాంగం సజీవంగా, చలనశీలతను కలిగి ఉండాలని రాజ్యాంగ నిర్మాతలు ఆకాంక్షించారని ధర్మాసనం పేర్కొంది. అదే సమయంలో కేశవానంద భారతి కేసులో పేర్కొన్న రాజ్యాంగ మౌలిక స్వరూప (బేసిక్ స్ట్రక్చర్) అంశాన్ని ప్రస్తావించింది. ప్రభుత్వాలు ఎటువంటి ఆర్థిక విధానాలు అనుసరించాలన్నది రాజ్యాంగం నిర్దేశించలేదని, అదే సమయంలో అందరికీ సమాన అవకాశాలు, సమానత్వం ఉండాలన్న రాజ్యాంగ నిర్మాతల ఆకాంక్షను సోషలిస్టు అనే పదం తెలియచేస్తుందని ధర్మాసనం వివరించింది. ప్రభుత్వానికి సొంత మతం ఉండదని, అన్ని మతాల



వారు సమానమే అని ప్రజలందరికి సమాన హక్కులు వర్తిస్తాయని, ప్రభుత్వానికున్న లౌకిక స్వభావం ప్రజల మత విశ్వాసాల ఆచరణను అడ్డుకోకూడదని పేర్కొంది. ప్రభుత్వం ఏ మతానికీ మద్దతివ్వకూడదని, అలాగే ఏ మతాన్ని వ్యతిరేకించకూడదని ధర్మాసనం దిశా నిర్దేశం చేసింది.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

## అందించండి

స్పష్టమవుతుంటుందనే చెప్పాలి. ఉన్నంతలో ప్యూర్ గా విత్‌ఔట్ ఫిల్టర్ వీరిద్దరూ ఉంటారని చాలా మంది అభిప్రాయపడుతుంటారు. ఇక పవన్ కల్యాణ్ కు మోడీ అంటే ఎంతో గౌరవం అని, మరెంతో విధేయత అని చెబుతుంటారు. భవిష్యత్తులో ఏపీలో బీజేపీకి పవన్ అవసరం చాలా ఉందనే వారూ ఉన్నారు. ఆ సంగతి అలా ఉంటే... తాజాగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడితో పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కీలక చర్చ జరిగిందని అంటున్నారు. అవును... భారత ప్రధాని నరేంద్ర మోడీతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. పార్లమెంట్ భవనంలోని ప్రధాని కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా.. జలజీవన్ మిషన్ అమలులో భాగంగా రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ఆ పథకం కాలపరిమితి పొడిగింపు మొదలైన అంశాలపై మోడీతో చర్చించారని అంటున్నారు. ఈ భేటీకి సంబంధించిన ఫోటోలు ఎక్స్ లో షేర్ చేసిన పవన్ కల్యాణ్... ట్వీట్ చేశారు. ఇందులో భాగంగా... పార్లమెంట్ సమావేశాల బిజీ మధ్య ఎంతో విలువైన సమయాన్ని తనకోసం వెచ్చించినందుకు ప్రధానికి పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. భారతదేశం పట్ల ప్రధాని మోడీకి ఉన్న నిబద్ధత, ప్రేమ నిజంగా స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు.

## ఏ పాపం తెలీదు

పనిగట్టుకుని ప్రచారం చేస్తోందని ఆరోపించింది. అమెరికాలోఅసలు కేసులు నమోదు కాలేదని తెలిపింది. పైగా లంచం, అవినీతి వంటి ఆరోపణలు అసలే లేవని పేర్కొంది. అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ, ఆయన సమీప బంధువు సాగర్ అదానీ, సీనియర్ ఎగ్జిక్యూటివ్ వీనిత్ జైన్‌లపై లంచం ఆరోపణలపై కేసు నమోదు చేశారనే వార్తల్లో వాస్తవం లేదు. వీరిపై ఫారెన్ కరప్షన్ ప్రాక్టీస్ యాక్ట్ కింద అవినీతి, లంచం తదితర కేసులు నమోదు అయినట్లు వస్తున్న వార్తలు కూడా పూర్తి నిరాధారం. గౌతమ్ అదానీ, సాగర్ అదానీ, వీనిత్ జైన్‌లపై సెక్యూరిటీస్‌కు సంబంధించి మోసం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నారే తప్ప.. లంచం, అవినీతి కేసుల్లో కాదు. ఎఫ్‌సీపీఏ చట్టం ఉల్లంఘించారంటూ అమెరికా న్యాయ శాఖ నమోదు చేసిన కేసులో వీరి ప్రస్తావన లేదు అని గౌతమ్ అదానీ కంపెనీ వివరణ ఇచ్చింది.

'లంచం అవాస్తవం.. వేరే ఆరోపణలు ఉన్నాయి'

అదానీ సంస్థ క్లారిటీ!

అదానీ గ్రూపు సంస్థల ఛైర్మన్ అదానీ తో పాటు ఎనిమిది మందిపై అమెరికాలో అభియోగాలు నమోదయ్యాయనే విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే అదానీ గ్రూపు సంస్థల ఛైర్మన్ అదానీ తో పాటు ఎనిమిది మందిపై అమెరికాలో అభియోగాలు నమోదయ్యాయనే విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే! సోలార్ ఎనర్జీ ఒప్పందాలు పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు పెద్ద ఎత్తున లంచాలు ఆఫర్ చేశారన్న ఆరోపణలపై అమెరికాలో కేసు నమోదయ్యింది. దీంతో... అదిగో వారికి ఇంత లంచం ఇచ్చారు.. అదిగో వారికి అంత లంచం ఇచ్చారంటూ కథనాలు విచ్చలవిడిగా ప్రవహించాయని అంటున్నారు! ఈ నేపథ్యంలో తాజాగా అదానీ గ్రూపుకు చెందిన గ్రీన్ ఎనర్జీ సంస్థ ఓ కీలక ప్రకటన చేసింది. ఇందులో భాగంగా... లంచం అభియోగాలపై వస్తున్న వార్తలు అవాస్తవమని వెల్లడించింది. అవును... భారత ప్రభుత్వ అధికారులకు పెద్ద ఎత్తున లంచాలు ఆఫర్ చేశారనే అభియోగాలు తీవ్ర సంచలనంగా మారిన వేళ అదానీ గ్రీన్ ఎనర్జీ సంస్థ స్పందించింది. ఇందులో భాగంగా... ఈ కేసుకు సంబంధించి గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్ అదానీలపై లంచం అభియోగాలు నమోదైనట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని వెల్లడించింది. స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ సందర్భంగా దీనిపై స్పందించిన అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్... అమెరికా ఫారిన్ కరప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్ (ఎఫ్.సీ.పీ.ఏ) కింద గౌతమ్ అదానీ, సాగర్ అదానీ, కంపెనీ సీనియర్ డైరెక్టర్ వినీత్ జైన్ పై లంచం, అవినీతి అభియోగాలు నమోదైనట్లు వచ్చిన కథనాలు అన్నీ అవాస్తవం అని తెలిపింది. ఇదే సమయంలో... వీరింత సెక్యూరిటీస్ కి సంబంధించిన మోసం ఆరోపణలు ఎదుర్కొంటున్నారే తప్ప.. వారిపై లంచం, అవినీతికి సంబంధించిన అభియోగాలు ఏమీ నమోదు కాలేదని స్పష్టం చేసింది.

## ఈవీఎంలపై 'ఇండియా' పోరు!

అనూహ్యంగా మహారాష్ట్రలో ఊహించని ఫలితాలు వచ్చాయి. బీజేపీ నేతృత్వంలోని మహాయుతి బంపర్ మెజార్టీతో విజయం సాధించింది. 288 అసెంబ్లీ సీట్లలో ఏకంగా 235 సీట్లతో మహాయుతి కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. ప్రతిపక్షంలోని అఘాడీ కూటమికి అతి కష్టమ్మీద 49 సీట్లు మాత్రమే వచ్చాయి. దీంతో ఇప్పుడు మహావికాస్ అఘాడీ దేశవ్యాప్తంగా ఆందోళనలకు దిగేందుకు సిద్ధమైంది. ఈ ఫలితాలు నమ్మశక్యంగా లేవని ఆరోపిస్తోంది. మరోసారి ఈ ఎన్నికల్లో ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగిందంటూ తీవ్ర ఆరోపణలు చేసింది. అందువల్లే తాము ఓడిపోయామని, లేదంటే తప్పకుండా తమ కూటమి అధికారంలోకి వచ్చేదే అని అంటున్నారు. మహావికాస్ అఘాడీ కూటమిలో భాగమైన కాంగ్రెస్, శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగిందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఓటమి చెందిన స్థానాల్లో బ్యాలెట్ పేపర్ల ద్వారా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు నిరసనలు చేపట్టాలని భావిస్తున్నారు. తెలంగాణ హైకోర్టు సీరియస్ ఇందుకు దేశ, రాష్ట్రస్థాయిలో లీగల్ టీమ్స్ ఏర్పాటు చేయాలని అన్ని ప్రతిపక్ష పార్టీలను కోరుతున్నాయి. అటు మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపైనా కోర్టును ఆశ్రయించాలని కూటమి నేతలు సిద్ధం అయ్యారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నేతృత్వంలో ఎలా అయితే భారత్ జోడో యాత్ర జరిగిందో.. అదే తరహాలో దేశవ్యాప్తంగా ఈవీఎంలకు వ్యతిరేకంగా పాదయాత్ర చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మరోవైపు.. హర్యానా ఎన్నికల ఫలితాల తరువాత కూడా కాంగ్రెస్ పార్టీ ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేసింది. హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీగా ఓట్ షేర్ లభించింది. దాంతో అన్ని సర్వేలు కూడా కాంగ్రెస్ కూటమి గెలుపు ఖాయమని నివేదికలు వెల్లడించారు. కానీ.. అక్కడ కాంగ్రెస్ బోల్తాపడింది.

## ఇండియా శత్రువులకు ట్రంప్ దమ్కీ

చేస్తున్నారు. ఇందులో భాగంగా కొన్ని విషయాల్లో ముఖ్యంగా భారత ఉద్యోగుల వ్యవహారంలో కొంత ఇబ్బంది కలగబోతోందని తెలిసింది. అయితే ఇండియా శత్రుదేశాలపై కూడా కీలక చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. చైనా మరియు కెనడా నుంచి అమెరికాలోని వచ్చే వస్తువులపై అధిక టారిఫ్‌లు విధించడంపై ట్రంప్ మాట్లాడారు. తాను అధికారం చేపట్టిన తర్వాత చైనా ఉత్పత్తులపై 10 శాతం, కెనడా వస్తువులపై 25 శాతం మేర సుంకాలు విధిస్తానని చెప్పి షాక్ ఇచ్చారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఇందుకు సంబంధించిన పత్రాలపై సంతకాలు చేస్తానని స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్'లో చేసిన వరుస ట్వీట్లలో ఈ విషయాన్ని ప్రకటించారు. జనవరి 20న బాధ్యతలు స్వీకరించిన తర్వాత తన మొదటి పని ఇదేనన్నారు. చైనా మరియు కెనడాలతో పాటు మెక్సికోకు ఈ మేరకు షాక్ తగలుతుందని చెప్పారు. మెక్సికో, కెనడా దేశాల నుంచి వేలాది మంది అమెరికాకు వస్తుండగా.. మునుపెన్నడూ లేని స్థాయిలో క్రైమ్, డ్రగ్స్ రవాణా విచ్చలవిడిగా జరుగుతోందన్నారు. డ్రగ్స్ మరియు క్రైమ్ అంశంపై చైనా ప్రతినిధులతో మాట్లాడినట్లు ట్రంప్ తెలిపారు.

## వారికి సంక్షేమపథకాలు కట్!

ఇకపైన క్షేత్రస్థాయిలోకి వెళ్లి వీటిని అమ్ముతున్న వారిపైన, రవాణా చేస్తున్న వారిపైన, సాగు చేస్తున్న వారిపైన ఉక్కుపాదం మోపాలని ఏపీ మంత్రి నారా లోకేష్ ఆదేశాలు జారీ చేశారు.

**ఇకపై మాదకద్రవ్యాల కట్టడికి ఈగిల్ :** నేడు గంజాయి, ఇతర మాదకద్రవ్యాలను నియంత్రణకు ఏర్పాటైన మంత్రుల ఉప సంఘం మూడవ సమావేశంలో గంజాయి, డ్రగ్స్ నివారణకు చేపట్టవలసిన చర్యల పైన చర్చించారు. కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హోం మంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశానుసారం ఏపీ యాంటీ నార్కోటిక్స్ టాస్కోర్స్ ను ఈగిల్ గా మారుస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు.

**గంజాయి సాగు ధ్వంసానికి డ్రోన్స్ :** ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్మెంట్ గా ఏపీ యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ కు నామకరణం చేశారు. ఇక గంజాయి సాగును కట్టడి చేయాలని, దీనిని కట్టడి చేయడానికి టెక్నాలజీని వాడుకోవాలని సమావేశంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్ సూచించారు. గంజాయి సాగు ధ్వంసం చేయటానికి డ్రోన్లను ఉపయోగించాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో పది మంది సభ్యులతో కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు.

**గంజాయి, డ్రగ్స్ విక్రయించే వారికి సంక్షేమం కట్ :** పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు ఇలా ప్రతిచోట ఈగిల్ కమిటీలతో మాదకద్రవ్యాలను నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి కేసుల్లో ఉన్న వారి ఫోటోలను ప్రత్యేక వెబ్సైట్లో, పోలీస్ స్టేషన్లో పొందుపరచాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. అంతేకాదు ఎవరైతే గంజాయి, డ్రగ్స్ విక్రయిస్తారో వారి కుటుంబాలకు ప్రభుత్వం అందించే సంక్షేమాన్ని కట్ చేయాలని సమావేశంలో పాల్గొన్న సభ్యులు అభిప్రాయపడ్డారు.

**గంజాయి నియంత్రణకు కఠిన నిర్ణయాలు :** ఇక గంజాయి సాగు చేయకుండా అవగాహన కల్పించడం మాత్రమే కాకుండా, వారికి ప్రత్యామ్నాయం కూడా కల్పిస్తున్నామని ఈ సమావేశంలో పాల్గొన్న గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడానికి వారికి కావలసిన సహాయాన్ని అందిస్తామని ఈ మేరకు నిర్ణయం కూడా తీసుకున్నట్టు ఆమె పేర్కొన్నారు. మొత్తంగా నార్కోటిక్స్ నియంత్రణపై క్యాబినెట్ సబ్ కమిటీ భేటీలో గంజాయి, మాదకద్రవ్యాలతో తప్పుదారిన పోతున్న వారిని సక్రమ మార్గంలోకి తీసుకురావడానికి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

## వారంతా జైలుకు వెళ్లడం ఖాయం

కార్యాలయానికి వివరణ ఇచ్చారు. మరోపక్క ఆయన బెయిల్ పిటిషన్ ను సుప్రీంకోర్టు సోమవారం కొట్టేసింది. దీంతో... విచారణకు హాజరుకావాలని దర్యాప్తు అధికారి, ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్.. విజయ్ పాల్ కు నోటీసులు జారీ చేశారు. దీంతో విజయ్ పాల్ విచారణకు హాజరయ్యారు. అయితే... ఆయన నుంచి సరైన సమాధానాలు రాలేదని భావించిన దర్యాప్తు అధికారి ఆయన్ను అరెస్టు చేస్తున్నట్లు రాత్రి 9 గంటలకు ప్రకటించారు. దీనిపై ట్రిపుల్ ఆర్ స్పందించారు. అవును... సీఐడీ మాజీ అడిషనల్ ఎస్పీ విజయ్ పాల్ అరెస్ట్ పై ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు స్పందించారు. ఇందులో భాగంగా ఈ అరెస్టును ఆయన స్వాగతించారు. తనను కస్టడీలో హింసించిన వారంతా జైలుకు వెళ్లడం ఖాయమని అన్నారు. ఇదే సమయంలో సునీల్ కుమార్ విదేశాలకు పారిపోకుండా లుకౌట్ నోటీసులు ఇవ్వాలని అన్నారు. మరోపక్క... కేంద్ర హోంమంత్రి అమిత్ షా తో రఘురామ కృష్ణంరాజు మంగళవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. లోక్ సభ స్పీకర్ ఓంబిర్లా కుమార్తె వివాహ రిసెప్షన్ లో పాల్గొనడానికి ఢిల్లీకి వచ్చిన రఘురామ.. ఇక్కడి పార్లమెంట్ భవనంలో అమిత్ షాను కలిశారు. ఈ సందర్భంగా ఏపీలోని రాజకీయ పరిస్థితులపై అమిత్ షా కు వివరించారని అంటున్నారు.

## కూటమిలో కుమ్ములాట !

రూపాయలు కురిపించే బూడిద కావడంతో అధికార పార్టీ నాయకులు కుమ్ములాడుకుంటున్నారు. ఒకరిపై ఒకరు ఆధిపత్య ధోరణి ప్రదర్శించుకుంటున్నారు. దీంతో రాజకీయాలు వేడెక్కాయి. కాదు కాదు.. సలసలా మండుతున్నాయి. ఈ వ్యవహారం మొత్తం రెండు కీలక జిల్లాల్లో సాగుతుండడం గమనార్హం.మరోసారి కడప జిల్లాలోని ఎర్రగుండ్ల పాలెంలో ఉన్న రాయల సీమ థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి రోజూ వందల టన్నుల బూడిద(ఫ్లై యాష్) ఉత్పత్తి అవుతుంది. టన్నుకు రూ.200 చొప్పున కట్టి.. ఈ బూడిదను ఎవరైనా తీసుకోవ చ్చు. ఒక్కొక్కసారి ఆ సొమ్ములు కూడా కట్టాల్సిన అవసరం లేదు. అయితే.. ఈ బూడిద ఆ విద్యుత్ కేంద్రానికి భారమైతే.. పొరుగున అనంతపురంలో ఉన్న సిమెంటు కంపెనీలకు బంగారం. ఎందుకంటే.. సిమెంటు తయారీలో ఫ్లై యాష్ ను వినియోగిస్తారు. సుమారు.. 160 కిలో మీటర్ల దూరంలో ఈ ఫ్లై యాష్ రవాణా చేస్తారు. అంటే.. థర్మల్ పవర్ కేంద్రం నుంచి అనంతపురంలోని తాడిపత్రి నియోజకవర్గం పరిధిలో ఉన్న సిమెంటు కంపెనీలు ఈ బూడిదను కొనుగో లు చేస్తాయి. తద్వారా.. దీనిని రవాణా చేసే వారికి కాసు ల పంట పండుతోంది. రోజుకు రూ.5 లక్షల వర కు.. చెల్లిస్తారు. ఇదే ఇప్పుడు కూటమి పార్టీల నాయకుల మధ్య ఆధిపత్యానికి, రగడకు కూడా దారి తీసిం ది. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డిల మధ్య పరిస్థితి భగ్గు మంటోంది. థర్మల్ పవర్ నుంచి వచ్చే బూడిదను తామే రవాణా చేసుకుంటామని జేసీ వర్గం చెబుతుండగా.. కాదు తామే రవాణా చేస్తామని ఆది వర్గం భీష్మిస్తోంది. ఈ క్రమంలోనే ఒకరి వాహనాలపై మరొకరు దాడులు చేసుకుంటున్నారు. ఫలితంగా ఇరు జిల్లాల్లోనూ పరిస్థితి ఉద్రిక్తంగా మారిపోయింది. ఇది అంతిమంగా ప్రజలపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ఇలాంటి ఘటనలు వద్దని చెబుతున్నా.. చంద్రబాబు నెత్తీనోరూ మొత్తు కుంటున్నా వినిపించుకునే నాథుడు లేకపోవడం గమనార్హం.

## రైతుల ధాన్యాన్ని నచ్చిన మిల్లులకు తీసుకువెళ్లే విధంగా చర్యలు



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** వ్యవసాయాన్ని లాభసాటిగా చేసి రైతుల జీవితాల్లో వెలుగులు నింపడమే కూటమి ప్రభుత్వలక్ష్యమని తుఫాన్ కారణంగా రైతులు తమకు నచ్చిన మిల్లులకు ధాన్యం తీసుకువెళ్లే విధంగా చర్యలు తీసుకుంటున్నామని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. బుధవారం కోరుకొండ ఏడిఏ కార్యాలయంలో రైతులు, వ్యవసాయశాఖ అధికారులతో శాసనసభ్యులు బత్తుల రైతుల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా రైతులు రానున్న తుఫాన్ కారణంగా తేమ ధాన్యాన్ని రైస్ మిల్లర్లు వెంటనే కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని,100 కేజీల ధాన్యానికి రైస్ మిల్లర్లు 10 కేజీలు తరుగు తీస్తున్నారని, దానిని ఐదు కేజీలు తరుగు తీసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షం తమకు నచ్చిన మిల్లులకు తీసుకెళ్లే విధంగా సహకరించాలన్నారు. ఈ సమస్యను శాసనసభ్యులు డిఎస్ఓ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా,రైతులు తమకు నచ్చిన మిల్లులకు తీసుకువెళతామని వ్రాతపూర్వకంగా ఆర్బికే కేంద్రాల్లో ఇస్తే, ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ మల్లికార్జునరావు, వ్యవసాయశాఖ అధికారిణి గౌరీదేవి, రైస్ మిల్లర్స్ జిల్లా అధ్యక్షులు వల్లేపల్లి శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లు కట్

ఆధారంగా తరాలపాటు వివక్ష ఎదుర్కొంటున్న వారికి రిజర్వేషన్లు అనే వరాన్ని రాజ్యాంగం అందించింది. ఎవరి మధ్య కూడా అసమానతలు లేకుండా ఈ రిజర్వేషన్లు అమలు కావాల్సి ఉంది. మతం మారితే కులం పోతుందని.. దాని ఆధారంగా వచ్చే రిజర్వేషన్ కూడా వర్తించదని నిబంధన పెట్టారు. దేశంలో రిజర్వేషన్లతోపాటే ఈ నిబంధన సైతం అమలులోకి వచ్చింది. చాలా మంది మతం మార్చుకున్నప్పటికీ, అధికారికంగా హిందువులుగానే కొనసాగుతూ రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నారు. హిందూ మతంలోనే ఉంటున్న తమకు వీరివల్ల నష్టం కలుగుతోందని ఆ సామాజిక వర్గం వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు.. దళిత క్రైస్తవులనూ ఎస్సీలుగా గుర్తించాలనే డిమాండ్లూ ఉన్నాయి. ఈ క్రమంలో సుప్రీంకోర్టు తాజా తీర్పుతో మరింత క్లారిటీ వచ్చినట్లయింది. మతంపై నమ్మకంతో మారితే తప్పులేదని చెప్పింది. బాప్టిజం తీసుకున్నాక హిందువుగా గుర్తింపు కొనసాగించలేరని సూచించింది. హిందూమతాన్ని ఆచరిస్తుండడంతో ఉద్యోగంలో కోటా కోస తనకు ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వాలని తమిళనాడు యువతి సెల్వరాణి వేసిన కేసును మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. దానిని సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. ఆ తీర్పు సరైందేనని సుప్రీంకోర్టూ స్పష్టం చేసింది. ఒక కులం కోటాలో ఉద్యోగం పొంది.. ఆ తరువాత మతం మారితే వారిని ఉద్యోగం నుంచి తొలగించాలని గతంలో మద్రాసు హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. భారతీయార్ విశ్వవిద్యాలయంలో చోటుచేసుకున్న అక్రమ నియామకాలపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఈ ఆదేశాలు జారీ అయ్యాయి. ఓ ఉద్యోగి ఒక కులానికి కేటాయించిన కోటాలో ఉద్యోగం పొంది.. ఆ తర్వాత మతం మారితే ఉద్యోగం నుంచి తొలగించాలని ఖరాఖండిగా చెప్పింది. వారికి ఉద్యోగంలో కొనసాగే హక్కు ఉండదని చెప్పింది.

## నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ సమావేశం

పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్యామ్ పాల్ మాట్లాడుతూ క్రైస్తవ మతంలో ఉన్నటువంటి అనేక సంఘాలను ఒకే తాటిపై తీసుకువచ్చి తద్వారా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో స్థాపించిన సంస్థ ఈ నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ అని ఆయన అన్నారు ఈ సంస్థ దేశంలోని 28 రాష్ట్రాలలో నడపబడుతుందన్నారు. దీని ద్వారా ప్రభుత్వం నుండి ఏ పథకాలు వస్తున్నాయి వివరించడం అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు అందే విధంగా చూడటం జరుగుతుందన్నారు. నందకుమార్ మాట్లాడుతూ సంస్థ ద్వారా అనేక స్కూల్ లు, కాలేజీలు నడపడం జరుగుతుందని పేద విద్యార్థులకు అనేకమందికి వీటిలో సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. సేవా దృక్పథం , విద్య, వైద్య రంగాలలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ సహాయపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ బిషప్ సంజయ్ ఆనంద్, ఎన్ సీ సీ జార?ండ్ ప్రెసిడెంట్ సాల్మన్ రాజ్ , నేషనల్ వైస్ ప్రెసిడెంట్ బ్యుల, ప్రశాంత్ కుమార్ బత్తుల, తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

పీడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారంతో బుధవారం యాంకరేజి పోర్ట్ లో స్టెల్లా ఎల్ నౌకలో లోడింగ్ జరుగుతున్న బియ్యాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన రెవెన్యూ, మెరైన్ పోలీస్, టెక్నికల్ అధికారులు, పోర్ట్ సిబ్బందితో కలిసి తీరంలోని రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం కార్యాలయం నుంచి సముద్రంలో లంగరు వేసిన ఈ షిప్పు వద్దకు చేరుకుని తనిఖీలు చేశారు. నౌకలో అప్పటికే లోడ్ చేసిన బియ్యం నమూనాలను సేకరించి, సిబ్బందిని లోడ్ చేస్తున్న బియ్యం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన యాంకరేజ్ పోర్టుకు చేరుకుని తనిఖీ వివరాలను మీడియా ప్రతినిధులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ యాంకరేజ్ పోర్టు నుంచి విదేశాలకు అక్రమంగా బియ్యాన్ని తరలిస్తున్నారనే సమాచారంతో రెవెన్యూ, మెరైన్ పోలీస్, టెక్నాల్ అధికారులు, పోర్ట్ సిబ్బందితో కలిసి సముద్రంలో బియ్యం లోడింగ్ జరుగుతున్న స్టెల్లా ఎల్ షిప్పును ఆకస్మికంగా తనిఖీ చేసి నమూనాలు సేకరించడం జరిగిందన్నారు. నౌక లోని 5 హేచస్స్ లో 52 వేల టన్నుల లోడింగ్ సామర్థ్యంగాను, 38 వేల టన్నులు అప్పటికే లోడింగ్ జరిగిందన్నారు. దీనిలో బాయిల్స్ రైస్ తో పాటు, 640 టన్నులు పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించమన్నారు. ఈ 640 టన్నుల బియ్యం కూడా గతంలో ప్రభుత్వం సీజ్ చేసి, బ్యాంక్ గ్యారంటీలు తీసుకుని రిలీజ్ చేసిన స్టాక్ గా గుర్తించినట్లు కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. కాకినాడ పోర్ట్ నుండి పీడిఎస్ బియ్యం అక్రమ తరలింపు నిరోధానికి నిరంతరం పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసామని, అనుమానిత కార్యకలాపాలపై తనిఖీలు కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ షన్మోహన్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, పోర్టు సీఐ పీ.సునీల్ కుమార్, ఏపీ ఎస్పీఎఫ్ అధికారి ఓ.శ్రీధర్, పోర్టు కన్జర్వేటర్ వీరబాబు, టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

విశ్వ వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...





### ఆరోగ్యంగా,ఉల్లాసంగా ఉండటానికి

# క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయి

**క్రికెట్ క్రీడాకారులు గెలుపు కోసమే కాకుండా ఆటను ఆశ్వాదించండి**

**క్రీడల్లో నైపుణ్యంతో ఉన్నత భవిష్యత్**

**ఎస్పీ క్రికెట్ క్రీడా ప్రాంగణం లో ఈజిపిఎల్ టోర్నీ ప్రారంభిస్తూ ఎడిషనల్ ఎస్పీ చెంచురెడ్డి**







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** యువత క్రీడల్లో నైపుణ్యం పెంచుకోవడం ద్వారా ఉన్నత భవిష్యత్‌ను అందుకోగలుగు తారని అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) ఎల్ చెంచురెడ్డి పేర్కొన్నారు. జైకిషన్ ఆధ్వర్యంలో మూర్తి నిర్వహణలో స్థానిక ఎస్పీ కార్యాలయం క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న తూర్పుగోదావరి జిల్లా ప్రీమియర్ లీగ్ క్రికెట్ (ఈజిపిఎల్) టోర్నమెంట్‌ను బుధవారం ఉదయం అడిషనల్ ఎస్పీ చెంచు రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటమిలు సహజమన్నారు. కేవలం గెలుపుకోసమే కాకుండా ఆటను ఆశ్వాధించాలన్నారు. జిల్లాలోని యువత క్రీడల్లో రాణిస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలన్న లక్ష్యంతో నిర్వాహకులు ఈ టోర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీయమ న్నారు.ఆరోగ్యంగా,ఉల్లాసంగా ఉండటానికి క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ఇటువంటి టోర్నమెంట్‌లలో ఆడటం ద్వారా తమ నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు.యువతను క్రీడల్లో ప్రోత్సహించడం ద్వారా చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సమాజానికి ఎంతగానో ఉపయోగపడతారన్నారు. బిజేపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు, క్రీడాకారుడు కాలెపు సత్య సాయిరామ్ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లా అసోసియేషన్‌కు సిఫారస్సు చేస్తామన్నారు. టోర్నీ నిర్వాహకులు జైకిషన్, మూర్తిలు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కార్యాలయం క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఇజిపిఎల్ టోర్నీలో 16 టీంలు పాల్గొంటున్నా యన్నారు.16 రోజుల పాటు ఉదయం, మధ్యాహ్నం మ్యాచ్‌లు జరుగుతాయన్నారు. 16 టీమ్‌లను నాలుగు పూల్‌లుగా విభజించి మ్యాచ్‌లు నిర్వహిస్తున్నామన్నారు. మొత్తం 31 మ్యాచ్‌లు జరుగుతాయని తెలిపారు.టోర్నమెంట్ నిర్వహణకు అన్ని విధాల సహకరిస్తున్న అడిషనల్ ఎస్పీ చెంచురెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.టోర్నమెంట్ తొలి మ్యాచ్ సాయి సిక్సర్స్, శ్రీ వారియర్స్ జట్ల మధ్య నిర్వహించగా, అడిషనల్ ఎస్పీ చెంచు రెడ్డి టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. సాయి సిక్సర్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. ఈ టోర్నమెంట్‌లో ఆర్‌జెవై యంగ్ స్టార్స్ క్రికెట్ క్లబ్, సుభాన్ స్టార్స్, శ్రీ వారియర్స్, సాయి సిక్సర్స్, ఆర్‌జెసి జేసిఐ ఎన్‌జివో, బ్యాంకర్స్ లెవెన్, జిఎండి కింగ్స్, లెవెన్ డక్స్, బజాజ్ గ్లాడియేటర్స్, ఈస్ట్‌గోదావరి ఎస్‌పి లెవెన్, రైజింగ్ లయన్స్, సెంచూరియస్ క్రికెట్ అకాడమి, ఎన్‌జి వారియర్స్, ఈస్ట్ గోదావరి కాప్స్, పోనెక్స్ ఎలిహేటర్స్, కటారి కింగ్స్ జట్లు పాల్గొంటున్నాయి. రాజమండ్రి సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్యచౌదరి,టిడిపి డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ రవికిరణ్ గోరంట్ల,జనసేన రాజమహేంద్రవరం కార్పొరేషన్ అధ్యక్షులు వై శ్రీనులు టోర్నమెంట్‌ను సందర్శించి, నిర్వాహకులను అభినందించారు.


# ఆదిత్య వాలంటీర్ల దీపోత్సవ సేవలు






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలల ఎన్ఎస్ఎస్,యూత్ రెడ్ క్రాస్ సంయుక్త ఆద్వర్యంలో ాలంటీర్ల సేవలు నిర్వహిస్తూనే ఉన్నారు. రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి నేతృత్వం లో డాక్టర్ జివిఎస్ నాగేశ్వరరావు ప్రోత్సాహంతో 72 మంది ఎన్ఎస్ఎస్ ,యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు ముందుగా కుమారి టాకీస్ నుండి మహాకాళేశ్వరం గుడి వరకు అరటి దొప్పలతో 365 వత్తులు వేసి నూనె పోసి వెలిగించడం జరిగింది. తదుపరి సరస్వతీఘాట్లో మట్టి ప్రమిదల్లో లక్ష దీపాలను వెలిగించే సంకల్పంతో,వత్తులు వేసి,నూనె పోసి దీపాలంకరణకు సహాయపడ్డారు.సరస్వతి ఘాటు లో దీపాలంకరణ తోట సుబ్బారావు, జ్ఞాన సరస్వతి పీఠం వ్యవస్థాపకులు ,ఆర్యాపురం ఇండియన్ బ్యాంక్ డైరెక్టర్ పడాల శ్రీనివాస్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ పర్యవేక్షణలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్,స్ డాక్టర్ జి వి ఎస్ నాగేశ్వరరావు, డాక్టర్.బి.హెచ్.వి. రమాదేవి, కె. మహేశ్వరీ, పి.సాయి పాల్గొన్నారు. ప్రిన్స్ పాల్స్,వాలంటీర్లకు పడాల శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.

# డిసెంబరు 1 న 12వ మహా కుంభాభిషేక మహోత్సవం





**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయం వద్ద వచ్చే డిసెంబర్ నెల 1 వ తేదీన పరమ పవిత్రమైన 12 వ మహా కుంభాభిషేక మహోత్సవాన్ని నిర్వహించ నున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మంచాల సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్తీకమాసంలో కార్తీక అమావాస్య మహా పర్వదినమున పరమ పవిత్రమైన గంగా, యమున, సరస్వతి, తుంగభద్ర, గోదావరి, కృష్ణ, నర్మద సప్తనదీ జలాలను 621 సువాసినీ, ముత్తైదువలు 621 కలశాలతో ఈ గ్రామోత్సవంలో పాల్గొంటారని, 21 మంది వేద పండితులతో ఈ ద్వాదశ (12 వ) మహా కుంభాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తామని సత్యనారాయణ తెలిపారు. బ్రహ్మశ్రీ ఆగమ ప్రతిష్ఠాచార్య గాయత్రీదేవి ఉపాసకులు ఘంటసాల సోమేశ్వరశర్మ పౌరోహిత్య సారధ్యంలో జరిగే ఈ మహాకుంభాభిషేకం కార్యక్రమాల పరంపరలో భాగంగా నవంబరు 30 న శనివారం సాయంత్రం 5 గంటల నుండి మహాగణపతి పూజ, ఆలయ శుద్ధి కొరకు పుణ్యాహవచనం, రక్షా బంధన పూజ, ధారణ, దీక్షా వస్త్రధారణ, పంచగవ్యప్రాశన, ఋత్విక్ వరుణ, నవగ్రహ మండప ఆరాధన, మహా కుంభాభిషేకం చేయు అఖండ 651 కలశముల స్థాపన, మహారుద్ర పారాయణ, మహా మృత్యుంజయ జపం, మహానవగ్రహ జపము, మహా కుంభాభిషేక అదిష్టాన దేవతల ఆవాహనము, మహారుద్ర హెూమం, నీరాజన మంత్ర పుష్పములు, చతుర్వేద స్వస్తి, దర్బారు సేవ మొదలగు కార్యక్రమాలను నిర్వహిస్తారు అన్నారు. డిసెంబరు 1 న ఉదయం 5 గంటల నుండి పునఃపూజా కార్యక్రమాలు, చతుర్వేద స్వస్తి గోపూజ, యాగశాలలో పూజలు, జపం ప్రారంభమని చెప్పారు. 7గంటల నుండి సప స్తనదుల జలములు, అభిషేక ద్రవ్యములతో కూడిన 651 కలశములకు 651 మంది స్త్రీలతో గ్రామంలో బాజా భజంత్రీలు, బాణా సంచాల కోలాహాలం నడుమ శ్రీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి వారి పల్లకీ ఊరేగింపు నిర్వహిస్తామని, ఉదయం 10 గంటల నుంచి అఖండ అన్న సమారాధనను నిర్వహిస్తామని సత్యనారాయణ తెలిపారు. 2 తేదీ ఉదయం 11 గంటల నుండి స్వామి అమ్మవార్ల ఆలయ శిఖరమునకు గర్భాలయంలోని స్వామి వారికి ఏక కాలంలో మహా కుంభాభిషేకం ప్రారంభమగును. అనంతరం స్వామివారికి వివిధ రకముల పుష్పాలతోను, మాలలతోను అలంకారము, సర్వదర్శనం, పూర్ణాహుతి, అవబృంద స్నానం, నీరాజన మంత్రపుష్ప ములు, ప్రసాద వితరణ చేపడతామని పేర్కొన్నారు. శ్రీ విశ్వేశ్వర స్వామి అభిషేకం చేయు 651 మహా కుంభాభిషేకం కలశాలను గ్రామంలో ఊరేగించే అద్భుత అవకాశం 651 మంది స్త్రీలకు మాత్రమే ఉన్నందున ఈ మహత్తర కార్యక్రమంలో పాల్గొనే మహిళలు ముందుగా వారి వివరాలను ఆలయం వద్ద నమోదు చేయించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొను భక్తులు అందరూ మాస్కులు ధరించి రావాలని, శానిటైజర్లను ఉపయోగించాలని సత్యనారాయణ పేర్కొన్నారు. భక్త మహాశయులు అందరూ ఈ మహత్తర కార్యక్రమములో పాల్గొని శ్రీ విశాలాక్షీ సమేత విశ్వేశ్వర స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మంచాల సత్యనారాయణ ఆ ప్రకటనలో పిలుపును ఇచ్చారు.

### ఎన్నికల నిర్వహణకు ఓటరు జాబితా

# ఎంతో కీలకమైంది


**కాకినాడ జిల్లా ఎలక్ట్రోల్ రోల్ అబ్జర్వర్ ప్రవీణ్ కుమార్**

**ప్రవీణ్ కుమార్‌కు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్**



**కాకినాడ కలెక్టరేట్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఓటరు జాబితాను దోషరహితగా రూపొందించడంలో సంబంధిత అధికారులు దృష్టి సారించాలని రాష్ట్ర మైన్స్ అండ్ జువాలజీ శాఖ కమిషనర్ మరియు డైరెక్టర్, కాకినాడ జిల్లా ఎలక్ట్రోల్ రోల్ అబ్జర్వర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలితో కలిసి ఎస్-ఎస్ఆర్-2025 ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణపై ఈఆర్ఓలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, నోడల్ అధికారులతో ఆయన సమీక్షించారు. తొలుత ప్రవీణ్ కుమార్ కు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ సమావేశంలో అబ్జర్వర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు ఓటర్ల జాబితా ఎంతో కీలకమైనదని అటువంటి జాబితా రూపకల్పనలో ఎటువంటి తప్పులకు తావులేకుండా స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు పకడ్బందీగా ఓటర్ల జాబితా స్క్రుట్నీ చేయాలన్నారు. గ్రామస్థాయిలో బిఎల్వోలను సెన్సిటైజేషన్ చేయాలని ఆయన అన్నారు. ఓటర్ జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీలు కూడా భాగస్వామ్యులు కావాలని ఆయన సూచించారు. రానున్న నెల రోజుల సమయంలో ఈ విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని బిఎల్ఓ లతో ఇఆర్ఓలు సమావేశం నిర్వహించాలని ఆయన తెలిపారు. స్వచ్ఛమైన ఓటర్ల జాబిత రూపకల్పనకు బిఎల్ఓల సేవలను వినియోగించు కోవాలన్నారు. ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ఓటర్ల తొలగింపు సమయంలో ఒకటికి రెండుసార్లు క్షుణంగా పరిశీలించాలన్నారు. ఓటు నమోదు, సవరణకు అర్హులైన వారు ఎవరైనా సరే ఫారం 6, 7, 8 ధరఖాస్తు ఫారాలను అందజేయాలన్నారు. ఓటరు నమోదు కార్యక్రమంలో రాజకీయపక్షాల ప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ జిల్లాలో 2025 ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయా అంశాలను ఆయనకు వివరించారు. జిల్లాలో ఒక పార్లమెంట్ నియోజకవర్గం, 7 అసెంబ్లీ నియోజవర్గాలు ఉన్నాయని, 7మంది ఈఆర్ఓలు ఉన్నారన్నారు. ఓటరు జాబితాహకు సంబంధించి అక్టోబరు 29 నాటికి 16,35 030 మంది ఓటర్లుగా నమోదైయ్యరన్నారు. వీరిలో 8,04,886 మంది పురుషులు ఉండగా 8,30,052మంది మహిళలు, 190 మంది ఇతరులు ఉన్నారన్నారు. జిల్లాలో 1640 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని వాటన్నింటిని పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. నియోజకవర్గాల వారీగా కాకినాడ జిల్లాలో తుని అసెంబ్లీ నియోజకవర్గంలో 224 పోలింగ్ కేంద్రాల్లో 2,24,915 మంది ఓటర్లు, ప్రత్తిపాడు నియోజకవర్గంలో 227 పోలింగ్ కేంద్రాల్లో 2,17,459 మంది ఓటర్లు, పిఠాపురం నియోజకవర్గం లో 242 పోలింగ్ కేంద్రాలు 2,38,031 మంది ఓటర్లు, కాకినాడ రూరల్ నియోజకవర్గంలో 264 పోలింగ్ కేంద్రాల్లో 2,68,959 మంది ఓటర్లు, పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో 201 పోలింగ్ కేంద్రాల్లో 2,14,933 మంది ఓటర్లుబీ కాకినాడ సిటీ నియోజకవర్గంలో 234 పోలింగ్ కేంద్రాల్లో 2,41,633 మంది ఓటర్లుబీ జగ్గంపేట నియోజకవర్గం లో 248 పోలింగ్ కేంద్రాల్లో 2,30,100 మంది ఓటర్లు ఉన్నారు. మొత్తం జిల్లాలో 1640 పోలింగ్ కేంద్రాల్లో,16 లక్షల 35 వేల 030 మంది ఓటర్లు ఉన్నారని ఆయన వివరించారు. జిల్లాలో 2025 ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ఈనెల 9, 10 మరియు 23, 24 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు నిర్వహించామన్నారు. డిసెంబర్ 24 నాటికి క్లెయిమ్ లను అభ్యంతరాలను పరిష్కరించడం పూర్తిచేస్తామన్నారు. తుది జాబితాను 2025 జనవరి 6న ప్రచురించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు ద్వారా అర్హత కలిగిన వారిని ఓటర్లుగా నమోదు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ వివరించారు. సమావేశంలో కాకినాడ మున్సిపల్ కమీషనర్ భావన, డీఆర్వో జేవెంకట్రావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస.మల్లిబాబు, కె. శ్రీరమణి, వివిధ నియోజకవర్గాల ఈఆర్వోలు రాజకీయ పార్టీకి చెందిన ప్రతినిధులు జి.సాయిబాబా (తెదేపా), ఆర్.వెంకటేశ్వరరావు (వైకాపా)బీ ఎస్.అప్పారావు (బీఎస్పీ), కె. కృష్ణమోహన్ (ఆప్) ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మండపేట నియోజక వర్గ కాంగ్రెస్ కో ఆర్డినేటర్‌గా కామన నియామకం



**రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఉత్తర్వులు**

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ :**
సుధీర్ఘ కాలం గా కాంగ్రెస్ పార్టీ లో సేవలు అందిస్తున్న ఏఐసీసీ సభ్యులు కామన ప్రభాకరరావు ను మండపేట నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ గా నియమిస్తూ రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల బుదవారం ఉత్తర్వులు జారీ చేశారు. డీసీసీ నుండి ఏఐసీసీ వరకు పలు పదవులు నిర్వహించారు. మండపేట నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పలు సార్లు పోటీ చేశారు. డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా సేవలు అందించారు. మండపేట నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్ ఛార్జ్ గా వ్యవహరించారు. ఇప్పుడు తాజా గా తిరిగి పార్టీ ఆయన్ను మండపేట నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ గా నియమించింది. కామన నియమకంపట్ల పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

### కీ.శే.దొమ్మేటి వెంకటరెడ్డి,మహాత్మ జ్యోతిరావు పూలే

# విగ్రహాల ఆవిష్కరణ

**దొమ్మేటి,పూలే ఆదర్శనీయులు : కార్మిక శాఖ మంత్రి సుభాష్**



**పి.గన్నవరం విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రముఖ సంఘ సంస్కర్తలు, కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలను కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ బుధవారం ఆవిష్కరించారు.బుధవారం పి.గన్నవరం మండలం నరేంద్రపురంలోని బల్లవంతెన దగ్గర ఏర్పాటు చేసిన శెట్టి బలిజ వన సమారాధన కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. శెట్టిబలిజ జాతి కోసం అహర్నిశలు కృషి చేసిన కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి, అట్టడుగు వర్గాల స్త్రీల అభివృద్ధి,సామాజిక మార్పు కోసం పోరాటం చేసిన జ్యోతిరావు పూలే వంటి మాహనీయుల విగ్రహాలను తన చేతుల మీదుగా ఆవిష్కరించడం పూర్వజన్మ సుకృతమన్నారు. సామాజికంగా,ఆర్ధికంగా వెనుకబడిన తమ జాతి ప్రజలును సంస్కరించి విద్యావంతులు చేయడానికి దొమ్మేటి వెంకటరెడ్డి చేసిన సేవలను మంత్రి సుభాష్ కొనియాడారు. స్వాతంత్రానికి ముందే శెట్టిబలిజ సంక్షేమ సంఘం స్థాపించి ఈ సంఘం ద్వారా పాఠశాలలు, గ్రంథాలయాలు, వయోజన విద్య,రాత్రి పాఠశాలలు నెలకొల్పి శెట్టిబలిజ జాతి అభ్యున్నత కోసం కృషి చేశారని కీర్తించారు.స్వాతంత్ర సంగ్రామంలో శెట్టిబలిజలతో ఒక సైన్యం ఏర్పాటు చేసి స్వాతంత్ర పోరాటంలో పాల్గొనడం దేశం పట్ల దొమ్మేటి వెంకటరెడ్డి కున్న చిత్తశుద్ధిని మంత్రి సుభాష్ చాటి చెప్పారు.జాతి ఔన్నత్యం,సమాజ శ్రేయస్సు కోసం ఎన్నో పుస్తకాలు,రచనలు చేసారని గుర్తు చేశారు.అలాగే సమాజంలో సామాజిక మార్పులు తెచ్చేందుకు మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలు నేటి యువతకు ఆదర్శమని మంత్రి శుభాష్ పేర్కొన్నారు.కుల వ్యవస్థ నిర్మూలనలో, మహిలోద్ధరణ,స్త్రీల విద్య కోసం సత్య శోదక్ సమాజ్ ను పూణే లో స్థాపించి బాలికల విద్యను ప్రోత్సహించారన్నారు. అనంతరం శెట్టి బలిజ జాతి ఐక్యత కోసం ఏర్పాటుచేసిన కార్తీక వన సమారాధనలో పాల్గొని తన సంఘీభావాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు, పి గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, సంఘ నాయకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు,దొంగ శ్రీను, కుడిపూడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత సార్వత్రిక ఎన్నికల్లో మంత్రి సుభాష్ ఎమ్మెల్యేగా గెలవాలని మొక్కుకున్న కుడుపూడి వెంకటేష్ అనే అభిమాని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి 108 కొబ్బరికాయలు కొట్టి తన మొక్కును మంత్రి సుభాష్ సమక్షంలో తీర్చుకుని తన అభిమానాన్ని చాటుకున్నారు.

# కొత్తపేట కోర్టు ఏజీపీగా విద్యా ప్రసన్న



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్తపేట సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా ఆలమూరు కోర్టు ఏజీపీగా పనిచేస్తున్న బూసి విద్యా ప్రసన్నకు ఇంచార్చ్ బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు విడుదల చేశారు. ఆలమూరు కోర్టు ఏజీపీగా పనిచేస్తున్న విద్యా ప్రసన్నను కొత్తపేట కోర్టు ఏజీపీగా (ఇంచార్జ్) బాధ్యతలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెవిన్యూ ఆఫీసర్ వి మదన్ మోహన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తపేట కోర్టు ఏజిపి ని ప్రభుత్వం నియమించేంత వరకు కొత్తపేట ఏజీపీగా కొనసాగాలని విద్యా ప్రసన్నను ఆదేశిస్తూ ఉత్తర్వులు వెలుపడ్డాయి. ఆలమూరు కోర్టు ఏజీపీతోపాటు కొత్తపేట కోర్టు ఏజీపీగా నియమితులైన విద్యా ప్రసన్నను పలువురు అధికారులు, నాయకులు హర్షం వ్యక్తంచేశారు.

## సంగమేశ్వరంలో
# చైర్‌పర్సన్ రాణి విశేష పూజలు



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రసిద్ధి చెందిన ఏడిద శ్రీ సంగమేశ్వర స్వామి వారి ఆలయం లో మండపేట పురపాలక చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి బుదవారం విశేష పూజలు నిర్వహించారు.కార్తీక మాసం సందర్భంగా మండపేట మండలం ఏడిద గ్రామంలో వేంచేసియున్న శ్రీ స్వయంవర పార్వతి సమేత శ్రీ సంగమేశ్వర స్వామి వారిని చైర్ పర్సన్ దర్శిం చుకున్నారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆమె కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు..



## గోడీ గురుకుల విద్యార్థుల
# ఇండస్ట్రియల్ విజిట్ విజయవంతం




**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లవరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల గోడి బాలుర పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు ఐటి అండ్ హైటెస్ ఒకేషనల్ కోర్సులలో భాగంగా కోడి గురుకుల విద్యార్థులు ఈరోజు బట్లపాలెంలో గల బివిసి ఇంజనీరింగ్ కళాశాలకు హాజరయ్యారని 9 ,10 ,11 ,12 తరగతి విద్యార్థులు వృత్తి విద్య నైపుణ్యాలు పెంపొందించుకు నేందుకు విజిట్లు ఉపకరిస్తాయని ఐటి ట్రైనర్ కె వెంకటరమణ తెలిపారు .ఈ కార్యక్రమంలో బట్లపాలెం బి వి సి ఇంజనీరింగ్ కళాశాలలో గల ఐటీ ల్యాబ్స్ ఇంజనీరింగ్ ల్యాబ్స్ సందర్శన వాటి పనితీరును బీవీసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె వి జి రామారావు విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ నక్క శ్రీనివాసు, సిబ్బంది పాల్గొన్నారు.




# జనకల్యాణ్ సంస్థ ఆదర్యంలో అవగాహన సదస్సు



**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్:** జనకల్యాణ్ వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వసహకారంతో కేంద్ర ప్రభుత్వ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఈరోజు తలపెట్టిన "బాల్ వివాహ్ ముక్త్ భారత్ " ప్రచారాన్ని డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం బాలికల జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ ఆవరణలో ప్రతిజ్ఞా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి బాలికల హై స్కూల్ హెచ్ఎం వి. విజయ కుమారి అధ్యక్షత వహించాగా జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ సలీం బాష ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షులు ఎం.ఎస్.ఆర్. కిశోర్ కార్యక్రమాన్ని ప్రారంభించి బాల్య వివాహ చట్టం మరియు దానివలన కలిగే దుశ్ పరిణామాలను వివరించారు. జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ బాలికల విద్య సమాజానికి ఎంతో తోడ్పడుతుందని, దేశ ప్రగతిలో ప్రధానపాత్ర పోషిస్తుందని విద్యార్థినులకు వివరించారు. జిసిపివో /ఏపీపీ ఎంఎకె. భీమరావు ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా వ్యవహిం చారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖాధికారి జి. సూర్య ప్రకాశ్, అమలాపురం సిడిపిఓ డి. విజయశ్రీ, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి ఉమాలక్ష్మి, సిఎంఓ బివివి సుబ్రహ్మణ్యం (సర్వశిక్షాభి యాన్), మండల్ లీగల్ సెల్ అడ్వకేట్ కెవివి శ్రీనివాసరావులు




పాల్గొని బాల్య వివాహాల గూర్చి సభలో ప్రసంగించారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, ఆరోగ్యశాఖ సిబ్బంధి, జనకళ్యాణ్ సిబ్బంది పాల్గొన్నారు. చివరిగా సభతో బాల్ వివాహ్ ముక్త్ భారత్ ప్రతిజ్న చేయించారు.

# ఆలమూరు కోర్టు ఏజీపీతో పాటు కొత్తపేట కోర్టు ఏజీపీగా విద్యా ప్రసన్న నియమకం

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్తపేట సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా ఆలమూరు కోర్టు ఏజీపీగా పనిచేస్తున్న బూసి విద్యా ప్రసన్నకు ఇంచార్చ్ బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు విడుదల చేశారు. ఆలమూరు కోర్టు ఏజీపీగా పనిచేస్తున్న విద్యా ప్రసన్న గారు కొత్తపేట కోర్టు ఏజీపీగా (ఇంచార్జ్) బాధ్యతలు చేపట్టనున్న సందర్భంగా వారికి అభినందనలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు. కొత్తపేట సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా ఆలమూరు కోర్టు ఏజీపీగా పనిచేస్తున్న బూసి విద్యా ప్రసన్నకు ఇంచార్చ్ బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు



విడుదల చేశారు. ఆలమూరు కోర్టు ఏజీపీగా పనిచేస్తున్న విద్యా ప్రసన్నను కొత్తపేట కోర్టు ఏజీపీగా (ఇంచార్జ్) బాధ్యతలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెవిన్యూ ఆఫీసర్ వి మదన్ మోహన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తపేట కోర్టు ఏజిపి ని ప్రభుత్వం నియమించేంతవరకు కొత్తపేట ఏజీపీగా కొనసా గాలని విద్యా ప్రసన్నను ఆదేశిస్తూ ఉత్తర్వులు వెలుపడ్డాయి. ఆలమూరు కోర్టు ఏజీపీతోపాటు కొత్తపేట కోర్టు ఏజీపీగా విద్యా ప్రసన్నను నియమించడం పట్ల పలువురు అధికారులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# ఉపకార వేతన పరీక్ష రాసేందుకు 2,815 మంది దరఖాస్తు

## జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను డిసెంబర్ 8వ తేదీ ఆది వారం జాతీయ ఉపకార వేతన పరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలి పారు. ఎనిమిదో తరగతి విద్యార్థులు ఉపకార వేతన పరీక్ష రాసేందుకు 2, 815 మంది దరఖాస్తు చేసుకున్నారని వీరికి మూడు రెవెన్యూ డివిజన్ల పరిధిలో 13 పరీక్షా కేంద్రాలను కేటాయిం చినట్లు ఆయన తెలిపా రు. డిసెంబర్ 8 వ తేదీ ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ జాతీయ ఉపకార వేతన పరీక్ష నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థిని విద్యార్థుల యొక్క హాల్ టికెట్లను ప్రభుత్వ పరీక్షల సంచా లకుల కార్యాలయపు వెబ్సైట్ నందు స్కూల్ లాగిన్ లో అందుబాటు లో ఉంచడం జరిగింద న్నారు. కావున సంబంధి త పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు పాఠశాల యు-డి.ఐ.ఎస్.ఈ .కోడ్ ను ఉప యోగించి లాగిన్ అయి తమ పాఠశాలకు సంబం ధించిన విద్యార్థుల యొక్క హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసి విద్యార్థులకు అందజేయవలసినదిగా జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. అమలాపురం రెవెన్యూ డివిజన్లో 1,239 మంది రామచంద్రపురంలో రెవెన్యూ డివిజన్లో 712 మంది, కొత్తపేట రెవెన్యూ డివిజన్ లో 864 మంది వెరసి 2,815 విద్యార్థులు పాల్గొన నున్నారన్నారు. అమలాపురం రెవి న్యూ డివిజన్లో ఆరు పరీక్షా కేంద్రాల ను ఏర్పాటు చేశారన్నారు. వీటిలో జడ్పిపి బాలికల హై స్కూల్ సూర్య నగర్ అమలాపురం, జడ్పీ పి బాలు ర్ హైస్కూల్ సూర్య నగర్ అమలా పురం, ఎంజి మున్సిపల్ హై స్కూల్, వి అగ్రహారం అమలాపురం, జె ఎన్ మున్సిపల్ హైస్కూల్ కొంకాపల్లి అమలాపురం, విద్యా నిధి ఐఐటి స్కూల్ అమలాపురం, జడ్.పి. హెచ్.ఎస్, పేరూ రు అమ లాపురం, కొత్తపేట రెవె న్యూ డివిజన్లో నాలుగు కేంద్రాలను ఏర్పాటు చేశారు, వీటిలో గవర్న మెంట్ బాలుర ఉన్నత పాఠశాల కొత్తపేట, కాంతి భారతి జూనియర్ కాలేజ్ కొత్తపేట, జిల్లా పరిషత్ హైస్కూల్ వాడపాలెం కొత్తపేట మండలం, రామచంద్రపురం రెవె న్యూ డివిజన్లో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పా టు చేశారన్నారు వీటిలో ఎం పి ఎల్ ఉన్నత పాఠశా ల రత్నంపేట రామచంద్రపురం, ఎస్ కే పి జి ఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల రామచంద్రపు రం, ఎస్ ఐ జి ఎం పి ఎల్ ఉన్నత పాఠశాల చాకలిపేట రామచంద్రపురంలో ఏర్పాటు చేశార న్నారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఈ యొక్క పరీక్షలు నిర్వహణ గాను జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాలలో వసతులు కల్పన, పోలీస్ యంత్రాంగం సహ కారంతో శాంతిభద్రతల నడుమ శాంతియుత వాతావర ణంలో పరీక్షలు సజావుగా నిర్వహణ పర్యవేక్షణ ఏర్పాట్లను కొరకు అధికారులకు విధులు బాధ్యతలు కేటాయించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాష ఆ ప్రకటనలో తెలిపారు.

## అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 4 రోజుల్లో
# ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు

## వాతావరణ శాఖ హెచ్చరికలు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుఫానుగా మారి రానున్న నాలుగు రోజుల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అమలాపురం కలెక్టరేట్ మరియు జిల్లాలోని 3 రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాలలో అత్యవసర సమయంలో సహాయం అందించడానికి కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టరేట్ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

కంట్రోల్ రూమ్ నెంబర్స్

కలెక్టరేట్ 08856293104, 018004252532, ఆర్డీవో అమలాపురం కార్యాలయం 08856233208, ఆర్డీవో కొత్తపేట కార్యాలయం 08855244299, ఆర్డీవో రామచంద్రపురం కార్యాలయం 08857245166

# దొమ్మేటి వెంకటరెడ్డి, మహాత్మ జ్యోతిరావు పూలే ఆదర్శనీయులు

## కార్మిక శాఖా మంత్రి సుభాష్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రముఖ సంఘ సంస్కర్తలు, దొమ్మేటి వెంకటరెడ్డి, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహా లను కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ బుధవారం ఆవిష్క రించారు. పి.గన్నవరం మండ లం నరేంద్రపురంలోని బల్లవంతె న దగ్గర ఏర్పాటు చేసిన శెట్టి బలిజ వన సమారాధన కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. శెట్టిబలిజ జాతి కోసం అహర్నిశలు కృషి చేసిన కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి, అట్టడుగు వర్గాల స్త్రీల అభివృద్ధి, సామాజిక మార్పు కోసం పోరాటం చేసిన జ్యోతిరావు పూలే వంటి మాహనీయుల విగ్రహాలను తన చేతుల మీదుగా ఆవిష్కరించడం పూర్వజన్మ సుకృతమ న్నారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన తమ జాతి ప్రజలును సంస్కరించి విద్యావంతులు చేయడానికి దొమ్మేటి వెంకటరెడ్డి చేసిన సేవలను మంత్రి సుభాష్ కొనియాడారు. స్వాతంత్రానికి ముందే శెట్టిబలిజ సంక్షేమ సంఘం స్థాపించి ఈ సంఘం ద్వారా పాఠశాలలు, గ్రంథాలయాలు, వయోజన విద్య, రాత్రి పాఠశాలలు నెలకొల్పి శెట్టిబలిజ జాతి అభ్యున్నత కోసం కృషి చేశారని కీర్తించారు. స్వాతంత్ర సంగ్రామంలో శెట్టి బలిజలతో ఒక సైన్యం ఏర్పాటు చేసి స్వాతంత్ర పోరాటంలో పాల్గొనడం దేశం పట్ల దొమ్మేటి వెంకటరెడ్డి కున్న చిత్తశుద్ధిని మంత్రి సుభాష్ చాటి చెప్పారు. జాతి ఔన్నత్యం, సమాజ శ్రేయ స్సు కోసం ఎన్నో పుస్తకాలు, రచనలు చేసారని గుర్తు చేశారు. అలాగే సమాజంలో సామాజిక మార్పులు తెచ్చేందుకు మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలు నేటి యువతకు ఆదర్శమని మంత్రి శుభాష్ పేర్కొన్నారు. కుల వ్యవస్థ నిర్మూలనలో, మహిలోద్ధరణ, స్త్రీల విద్య కోసం 'సత్య శోదక్ సమాజ్' ను పూణే లో స్థాపించి బాలికల విద్యను ప్రోత్సహించారన్నారు. అనం తరం శెట్టి బలిజ జాతి ఐక్యత కోసం ఏర్పాటు చేసిన కార్తీక వన సమారాధనలో పాల్గొని తన సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు, పి గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారా యణ, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, సంఘ నాయకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, దొంగ శ్రీను, కుడిపూడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత సార్వత్రిక ఎన్నికల్లో మంత్రి సుభాష్ ఎమ్మెల్యేగా గెలవాలని మొక్కుకున్న కుడుపూడి వెంకటేష్ అనే అభిమాని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి 108 కొబ్బరికాయలు కొట్టి తన మొక్కును మంత్రి సుభాష్ సమక్షంలో తీర్చుకున్నారు.

# రైతులు వాతావరణ హెచ్చరికలు పాటించాలి

## సకాలంలో ధాన్యం రైస్ మిలర్స్‌కి పంపించాలి

**రాయవరం మండలం, విశ్వం వాయిస్ న్యూస్ :** మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి కే. ప్రభాకర్ తెలిపారు. మండలంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి కే ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు, ఆలమూరు కే. నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన క్షేత్రస్థాయిలో రైతులతో మాట్లాడుతూ వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు 28 నుండి 2వ తారీఖు వరకు వర్షాలు వచ్చే అవకాశం ఉన్నది కాబట్టి రైతులందరూ కూడా ఆర పెడుతున్న ధాన్యాన్ని మిల్లులకు పంపించాలని తెలియజేశారు.మీ యొక్క రైతు సేవ కేంద్రం ధాన్యం కొనుగోలు కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులకు మీకు నచ్చిన రైస్ మిల్ ను తెలియపరిచి అదే రైస్ మిల్ కు ధాన్యాన్ని పంపించుకునే అవకాశం ఉందని రైతులకు తెలిపారు.అదేవిధంగా ఇంకా పంట కోత కోయని పొలాలు ఈ 5 రోజులు కూడా కోతలను వాయిదా వేసుకోవాలని తెలియపరిచారు. అదేవిధంగా



ఈ వాతావరణ హెచ్చరికలను ధాన్యం కొనుగోలు సిబ్బంది, రైతు సేవా కేంద్రాల సహాయకులు గ్రామస్థాయిలో రైతులందరికీ కూడా తెలియపరిచి ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చేసి టార్పాలెన్స్ తో కప్పే విధంగా రైతులకు తెలియపరచాలని ఆదేశించడం జరిగింది. అదేవిధంగా ఈ వాతావరణ పరిస్థితుల విషయంలో ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకుండా గ్రామస్థాయిలో సిబ్బంది రైతులందరికీ అందుబాటులో ఉంటూ వారికి కావలసిన సేవలను అందించాలని ఆదేశించడం జరిగింది. అనంతరం మండల కేంద్రమైన రాయవరం రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు యొక్క రిజిస్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ విస్తరణ అధికారి శివశంకర్, గ్రామ వ్యవసాయ సహాయకులు మణికంఠ, తేజ,ధాన్యం కొనుగోలు సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని పేరవరం, భద్రవరం, లింగంపర్తి గ్రామాలను సందర్శించిన మండల వ్యవసాయ అధికారి బి జ్యోతి. ప్రస్తుతం కోత కోసి పొలంలో ఉన్న వరి పనలను కుప్పలుగా వేసుకోమని రైతులకు తెలపడం జరిగింది ఆరబెట్టి ఉన్న ధాన్యం దగ్గరలో ఉన్న మిల్లునకు పంపడం జరుగుతుంది అని లేదా సురక్షిత ప్రాంతంలో బరకాలు కప్పుకుని నిల్వ చేసుకోమని రైతులకు తెలపడం జరిగింది. వరి కోతలు కొన్ని రోజులు వాయిదా వేసుకోమని మరియు ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పంట పొలాల్లో నిలిచే అదనపు నీటిని బయటకు పోయేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల వ్యవసాయ సిబ్బంది పంట పొలాలను సందర్శించి రైతులకు భారీ వర్షాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి వివరించడం జరిగింది.

## వైభవం వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవిందాంబ కళ్యాణం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన శంఖవరం గ్రామంలో విశ్వబ్రహ్మణ ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవిందాంబ దంపతుల కళ్యాణ మహోత్సవం బుధవారం భక్తుల జన సమూహం మధ్య వైభవంగా జరి గింది. యండమూరి వీర వెంకటరమణ, రామలక్ష్మి, యండమూరి వీరబాబు వీరవేణి దంపతుల చేతుల మీదుగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల తెలుగుదేశం పార్టీ మాజీ ప్రచారకర్త పర్వత సురేష్, ఉప సర్పంచ్ చింతమనీడి కుమార్, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు యండమూరి అప్పారావు, అద్దాల రమణ, శ్రీను, నూకరాజు, బాబురావు, సన్యాసిరావు, చిన్న అప్పారావు, శ్రీధర్ బాబు, బాబీ, పిల్యాణి రమణ తదితరులు పాల్గొన్నారు.


# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

కాకినాడ జిల్లా ఎడిషన్

గురువారం 28/నవంబర్/2024

www.viswamvoice.com






## బాల్య వివాహాల ముక్త భారత్‌పై అవగాహన : కాటం భాను



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో ఈరోజు నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మరి యు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ జిల్లా న్యాయ సేవాధికార సంస్థఆదేశాలమేరకుప్రత్తిపాడు మండలం న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ కాటంబాను బాల్యవివాహాల ముక్త భారత్ పై పై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ నందు నిర్వహించినారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని పిల్లలు ఒక స్థాయికి వచ్చేవరకు చదువుపై దృష్టి సారించాలని తెలి యజేసారు. బాల్యవివాహాలు ఇంట్లో పెద్దవారు ఎవరైనా చేయాల ని ప్రయత్నించిన తమ చుట్టుపక్కల ఎక్కడైనా జరుగుతున్నాయని తెలిసిన వెంటనే వందకు డయల్ చేసి ఇన్ఫర్మేషన్ ఇయ్యవలెనని తెలియపరిచారు. ఈకార్యక్రమంలో ప్రత్తిపాడు ఎస్ఐ మాట్లాడు తూ బాల్య వివాహం చేసుకున్నచో వచ్చే ఇబ్బందుల గురించి తెలియపరిచారు. కార్యక్రమం చివరిన విద్యార్థుల అందరి చేత బాల్యవివాహాల రద్దుకొరకు ప్రతిజ్ఞ చేయించినారు. ఈ కార్యక్రమం లో మండల న్యాయ సేవాధికార సంస్థ ప్యానల్ అడ్వకేట్స్, ప్రతిపాడు బార్ ప్రెసిడెంట్ మరియు ప్రత్తిపాడు ఎస్ఐ స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

## భారతదేశాన్ని కాపాడేది రాజ్యాంగమే..

### కెవిపిఎస్ రౌండ్ టేబుల్‌లో పలువురు వక్తలు..



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** భారతదేశంలో దళితులు, అట్టడుగు వర్గాల ప్రజలు, ఆదివాసీలు, మహిళలు, రైతులు, కార్మికులు మొదలకు ప్రజలందరికీ అండగా ఉండేది భారత రాజ్యాంగమేనని పలువురు వక్తలు కొనియాడారు. భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా కేవీపీఎస్ ఆధ్వర్యంలో కాకినాడ టీచర్స్ హోమ్ లో బుధవారం సాయంత్రం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో దళిత ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కే.సింహాచలం ఆహ్వానం పలుకగా, జిల్లా అధ్యక్షులు బి.సురేష్ కుమార్ సభకు అధ్యక్షత వహిం చారు. ముందుగా సంఘం ఉపాధ్యక్షులు కే.ఎస్.శ్రీని వాస్ రౌండ్ టేబుల్ సమావేశం యొక్క ఉద్దేశాన్ని వివరించారు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని, ప్రచారం కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవం జరుపుతూ, ఆచరణలో రాజ్యాంగాన్ని నీరుగారిస్తుందని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భారత పౌరులందరిపై ఉందని అందుకోసం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కెవిపిఎస్ ఆధ్వర్యంలో నవంబర్ 26 నుంచి డిసెంబర్ 6 వరకు భారత రాజ్యాంగం యొక్క విశిష్టతను జిల్లాలో ప్రచారం చేసి డిసెంబర్ 6 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ముగింపు సభ జరుగుతుందని తెలియజేసారు. ఈ ప్రచార కార్యక్రమంలో దళిత సంఘాలు, ప్రజా సంఘాలు కూడా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రముఖ దళిత నాయకులు అయితాబత్తుల రామేశ్వరరావు, సామాజిక సాధన సమితి ప్రెసిడెంట్ డాక్టర్ భానుమతి గారు, ఐఎఫ్ టియు రాష్ట్ర నాయకులు జే.వెంకటేశ్వర్లు, ఆర్పిఐ రాష్ట్ర నాయకులు పిట్టా వరప్రసాద్, ఎస్సీ ఎస్టీ పోరం నాయకులు భయ్యా కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు, రిటైర్డ్ అగ్రికల్చరల్ జెడి పెట్ల సూర్యనారాయణ రాజు, రైతు కూలీ సంఘం నాయకులు వల్లూరి రాజబాబు,కేవీపీఎస్ తాళ్లరేవు మండల కన్వీనర్ తిప్పర్తి శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు. వీరు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ హయాంలో ఈ పదేళ్ల కాలంలో దేశంలో దళితులు,మైనార్టీలు, మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగాయని, మతోన్మాద ప్రమాదం పెరిగిందని,ప్రైవేటీకరణ విధానాలతో రిజర్వేషన్లకు అర్థం లేకుండా పోయిందని, రాజ్యాంగం అమల్లో ఉన్నప్పుడే ఇలా జరిగితే రాజ్యాంగం లేకపోతే దళితుల పరిస్థితులు అర్థం చేసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, గ్రామ గ్రామాన రాజ్యాంగం యొక్క విశిష్టతను ప్రచారం చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో రైతు కూలీ సంఘం నాయకులు కే. అంజిబాబు,కెవిపిఎస్ నాయకులు పెదరిక్,ఏలేటి నాని బాబు, కటారి పద్మనాభం, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ ఐడీఎల్ డిగ్రీ కాలేజీతో ఒడిగోస్ ఎం.ఓ.యూ



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక విద్యుతనగర్ కాకినాడ లోని ఐడీఎల్ డిగ్రీ కాలేజీ లో ఒడిగోస్ ఎం.ఓ.యూ. ఒప్పంద సమేవేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐడీఎల్ డిగ్రీ కాలేజీ కంప్యూటర్ సైన్స్ హెచ్.ఓ.డి. జీవన్ కాంత్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులుగా ఐడీఎల్ డిగ్రీ కాలేజీ కాలేజీ ప్రిన్సిపాల్ డా.సత్యనారాయణ, అకాడమిక్ డైరెక్టర్స్ రంజిత్, వాసు, వైస్ ప్రిన్సిపాల్ కామరాజు, ఒడిగోస్ మేనేజింగ్ డైరెక్టర్స్ వార వినోద్, వార సత్యనారాయణ పాల్గొని ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.సత్యనారాయణ మాట్లాడుతూ ఒడిగోస్ తో ఎం.ఓ.యూ చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియజేసారు. మేనేజింగ్ డైరెక్టర్స్ వార వినోద్, వార సత్యనారాయణ మాట్లాడుతూ మారుతున్న సాంకేతిక వ్యవస్థలో కంపెనీల యొక్క అవసరానికి తగ్గినట్టుగా విద్యార్థులను తయారు జేస్తున్న ఒడిగోస్ అధికారికింగా ఐడీఎల్ డిగ్రీ కాలేజీ విద్యార్థులకి ఫుల్ స్టాక్, యూఐ, యూక్సకోర్సెస్ మీద ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగాలు చూపించుటకు గాను ఎం.ఓ.యూ ఒప్పందం కుదుర్చుకోవడం సంతోషంగా ఉందని తెలియ జేసారు. ఒడిగోస్ మీద నమక్కం ఉంచి ఎం.ఓ.యూ. చేసిన ఐడీఎల్ డిగ్రీ కాలేజీ డైరెక్టర్స్ రంజిత్, వాసు, ప్రిన్సిపాల్ డా.సత్యనారాయణ, హెచ్.ఓ.డి. జీవన్ కాంత్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ విద్యార్థులు సరి అయ్యిన పద్ధతిలో నేర్చుకుంటే కేవలం 4 నెలలో ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీస్ లో ప్లేసె మెంట్స్ చూపించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒడిగోస్ ఫౌండర్స్ మేరీ జ్యోతి, మేనేజర్స్ శిరీష, లారా, కో-ఆర్డినేటర్స్ మౌలిక, రామ, పద్మ, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఎం.ఓ.యూ. చేసుకున్న ఒడిగోస్ ని సి.వై.ఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డా.మూర్తి రాజు ప్రత్యేకంగా అభినందించారు

## సోషల్ మీడియా దుర్వినియోగం, సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు

**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో సోషల్ మీడియా దుర్విని యోగం మరియు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె





రత్నమాణిక్యం తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక అడ్వకేట్లు దర్మల లక్ష్మీనారాయణ,మడివి రవితేజ విచ్చేసి తమ అమూల్యమైన సూచనలు, సలహాలు అందిం చారు. అడ్వకెట్ డి.లక్ష్మీనారాయణ మాట్లాడు తూ సోషల్ మీడియాను ఉపయ్యోగించేటప్పుడు తగిన జాగ్రత్తలతో వ్యవహరించాలని, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తు అన వసర విషయాల్లో జోక్యం చేసుకోకుండా జాగ్రత్త గా ఉండాలన్నారు. సైబర్ నేరాలకు పాల్పడిన వారిపై ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం- 2000 ప్రకారం నేరస్తులకు ఎలాంటి శిక్షలు ఉంటాయి అనే అంశంపై వివరించారు. మరొక అడ్వకెట్ మడివి రవితేజ మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచం లో యువత సోషల్ మీడియా భ్రమలో పడి తమ విలువైన జీవితాలను చేజేతులా నాశనం చేసు కుంటున్నారు. కావున విద్యార్థులు బాధ్యతా యుతంగా ప్రవర్తించి తమ జ్ఞానాన్ని మంచి భవిష్యత్తు కోసం ఉపయోగించుకోవాలన్నారు. ఇతరులను బాధించే విధంగా సోషల్ మీడియా లో పోస్టు పెట్టి అనవసరంగా శిక్షకు గురి కావద్దన్నారు. సైబర్ క్రైమ్ వలన చాలామంది ఆర్థికంగా పోతున్నారని కావున జాగ్రత్త వహించాలన్నారు. సైబర్ క్రైమ్, సోషల్ మీడియా కు సంబందించి ఏవైనా సమస్యలు ఎదురైన ప్పుడు దైర్యంగా వాటిని ఎదుర్కొని నిలబడాలని, ఎటువంటి అగాయిత్యాలకు పాల్పడవద్దన్నారు. ఏదైనా సమస్య వచ్చినపుడు తమను సంప్రదించి నట్లయితే తగిన సూచనలు, సలహాలు ఇచ్చి తమవంతు కృషి చేస్తామన్నారు. సైబర్ నేరాల బారిన పడితే 1930 నెంబర్ కు కాల్ చేసి పిర్యాదు చెయ్యవచ్చున్నారు. అనంతరం అతిధు లు లక్ష్మినారాయణ, రవితేజలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్,అధ్యాపకులు జి. వెంకట్రావు, ఆర్.సిహెచ్ నాగేశ్వరరావు,కె. శకుంతల, జి. హారతి, కె. శైలజ, కె. శ్రేదేవి, కె. శ్రీలక్ష్మి, జి.సాయికుమార్, ఎన్. రమేష్,బి. శ్రీనివాసరావు, పి. సుభద్ర, ఎస్.మూర్తి, వి. శీనయ్య, సంగం నాయుడు తదితర అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### డిసెంబర్ 3న జరిగే సిపిఎం చింతూరు మండల

## మహాసభను జయప్రదం చేయండి



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) చింతూరు మండల 9వ మహా సభ డిసెంబర్ 3న కల్లేరు గ్రామంలో జరుగుతుందని మండల ప్రతినిధులు హాజరై జయప్రదం చేయాలని మండల కార్యదర్శి సీసం సురేష్ పిలుపునిచ్చారు. చింతూరు సిపిఎం కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల కార్యదర్శి సీసం సురేష్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత పేద ప్రజల పక్షపాతి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటలు నిర్వహించే సిపిఎం పార్టీ 9వ మహాసభను డిసెంబర్ 3న కల్లేరు గ్రామంలో జరుగు తుందని గత మూడేళ్ల కాలంలో సిపిఎం పార్టీ ప్రజా సమస్యలపై చేసిన పోరాటాలను ఈ ప్రాంత పోలవరం నిర్వాసితులు ఆదివాసీలు పోడు భూము సాగుదారులు వ్యవసాయ కార్మికులు ఉపాధి కార్మికుల మహిళలు సమస్యలు పరిష్కరించాలని గ్రామీణ ప్రాంతల విద్యా,వైద్యం, ఉపాధి, అవకాశాలను మెరుగుపర్చాలని కోరుతూ మూడేళ్ల కాలంగా చేసినటువంటి కృషి పై సమీక్ష చేసి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించే మండల మహాసభ అత్యంత ఉత్సాహ వాతావరణంలో కల్లేరు గ్రామంలో నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని ఈ మహాసభకు మండల వ్యాప్తంగా ఉన్న పార్టీ సభ్యులలో ఎన్నుకున్న ప్రతినిధులతో మహాసభ జరుగుతుందని ఈ మహాసభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శ వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, గార్లు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని ఈ మహాసభలో మండల నూతన నాయ కత్వాన్ని, జిల్లా మహాసభకు ప్రతినిధులను ఎన్నిక జరుగుతుందని ఈ మహాసభకు హాజరయ్యే ప్రతినిధులు అందరూ తప్పనిసరిగా హాజరై జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పొడియం లక్ష్మణ్, కారం సుబ్బారావు, కలుముల మల్లేష్, కలుముల రామారావు, మడివి రాజేష్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి..

### పెండింగ్ వేతనాలు చెల్లించాలి : సీఐటీయూ




**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు డివిజన్ పరిధిలో నాలుగు మండలాల్లో ఉన్న శానిటైషర్ వర్కర్లు సమస్యలు పరిష్కరించాలి పెండింగ్ వేతనాలు చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో బస్టాండ్ నుండి ఐటీడీఏ వరకు ర్యాలీ. ఈ సందర్భంగా సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి పొడియం లక్ష్మణ్ మాట్లాడుతూ శానిటైషర్ వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలి. పెండింగ్ వేతనాలు గత నాలుగు నుండి ఐదు నెలల వరకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. ప్రమాద బీమా సౌకర్యం కల్పించా లి. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. పని భా రాన్ని తగ్గించాలి. రాజకీయ వేధింపుల ఆపాలి. సంవత్సరానికి రెండు జతలు యూనిఫార్మ్ ఇవ్వాలి. పని చేస్తున్న సందర్భంలో గ్లౌజులు. మాస్కులు. షూస్.ఇవ్వాలి. అని కూటమి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శానిటేషన్ వర్కలు సమస్యలు పరిష్కరించకపోతే ఐటీడీఏ ముట్టడి కార్యక్రమం చేస్తామని అన్నారు. అనంతరం ఐటిడిఏ ఏఓకి డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఏఓ మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కారం చేస్తామని అన్నారు. మిగతా సమస్యలు పై అధికారులు దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో సిఐటియు మండల కమిటీ సభ్యులు కారం సుబ్బారావు. శానిటేషన్ వర్కర్లు. సురేష్. గాంధీ. వరలక్ష్మి. రజని. ముత్తమ్మ. తదితరులు పాల్గొన్నారు.

### గిరిజన బాలుడు దహన సంస్కారాలకు రూ.5000లు అందించిన జెకె సిటీ ట్రస్ట్




**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు మండలం నర్సింగ పేట గ్రామానికి చెందిన దొమ్మిరి శేషు తన కుమారుడు (3) సంవత్సరాల దుమ్మిరి జస్వంత్ కు గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడు తుండగా ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూనే బాలుడు పరిస్థితి విషమించి మృతి చెందాడు. విషయాన్ని జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు జమాల్ ఖాన్ కు తెలియడంతో తన వంతు సాయంగా బాలుడి దహన సంస్కారాలు 5000 రూపాయలను బుధవారం అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎస్కే రియాజ్ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బదిరెడ్డి గోవింద్ ఆధ్వర్యంలో ముద్రగడని కలిసిన ఏలేశ్వరం వైసీపీ శ్రేణులు



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** మాజీ మంత్రి, వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం, యువ నాయకుడు గిరిబాబుని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరం నగర పంచాయతీ మూడో వార్డు కౌన్సిలర్, నియోజ వర్గ వైసీపీ నాయకులు బదిరెడ్డి గోవింద్ బాబు ఆధ్వర్యంలో సుమారు 150 మంది ఏలేశ్వరం మండలానికి చెందిన సర్పంచులు,మాజీ సర్పంచులు,మాజీ కౌన్సిలర్లు,మాజీ సొసైటీ డైరెక్టర్లతో పాటు పలువురు నాయకులు ముద్రగడ నివాసంలోమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా తన కలవడానికి వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా ముద్రగడ పరిచయం చేసికున్నారు. ముద్రగడని కలిసిన వారిలో భీశెట్టి అప్పలరాజు,నానిశెట్టి లోవరాజు, పట్టాసుబ్బారావు,పలివెల రామచంద్రరావు, సిరిపురపు రాజేష్, సఖిరెడ్డి బుజ్జి,సఖిరెడ్డి గాంధీ,జువ్విన వీర్రాజు, గొడుగు నాగేంద్ర కుమార్, వాడపల్లి శ్రీను, రాచర్ల రమేష్, బదిరెడ్డిశీను, గునుపూడి కొండబాబు, ముత్యాల రాజులతో పాటు ప్రత్తిపాడు మండలానికి చెందిన గుడాల వెంకటరత్నం,శేరు కృష్ణ,దలే చిట్టిబాబు ఉన్నారు.

## జీడిపిక్కలు ఫ్యాక్టరీ తెరిపించాలని మనవహారం



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలేశ్వరం, గత నెల 16వ తేదీన అర్ధాంతరంగా మూసివేసిన మండలంలోని చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు స్థానిక బాలాజీ సెంటర్లో బుధవారంమానవహారం నిర్వహించారు. కార్మికులు తొలుత తాసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించి అనంతరం ర్యాలీగా బాలాజీ చౌక్ సెంటర్ కు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీగా చేరుకుని మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి పాకలపాటి సోమరాజు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ గత 12 రోజులుగా కార్మికులు అనేక విధాల ఆందోళనలు చేస్తున్న యాజమాన్యానికి కానీ ప్రభుత్వానికి కానీ చీమకుట్టినట్టు లేదన్నారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి వీరబాబు కే. చక్రధర్, ఎం చంటి, సిహెచ్ గోవింద్,ఎస్ జయలక్ష్మి వై శివలక్ష్మి జె భాగ్యలక్ష్మి టి దేవి బి అన్నపూర్ణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.





## వై.యస్ షర్మిలరెడ్డి,కొప్పుల రాజు ను కలిసి సత్కరించిన టీ కే విశ్వేశ్వరరెడ్డి,మార్టిన్ లూథర్

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్:** బుధవారం ఉదయంవిజయవాడ ఏ కన్వెన్షన్ హాల్ నందు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, నియోజకవర్గం కోఆర్డినేటర్స్ సమావేశంలో ఏఐసీసీ బీసీ,ఎస్ సి , మైనార్టీ చైర్మన్ కొప్పుల రాజు రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డిని కలిసి శాలువా వేసి పూలబొకేతో తూర్పుగోదావరి జిల్లా డీసీసీ అధ్యక్షులు డాక్టర్ టి.కే విశ్వేశ్వర రెడ్డి, ఏపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్,కో ఆర్డినేటర్స్ కృష్ణ చైతన్యరెడ్డి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు మోత శారదా, రాజానగరం నాయకులు డా.వడయర్,తడాల కొండ రాజు పాల్గొన్నారు.

## వై.ఎం.వి.ఏ, వైశ్య హాస్టల్ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వై.ఎం.వి.ఏ, వైశ్య హాస్టల్ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన స్థానిక పొలసానపల్లి హనుమంతరావు బ్రదర్స్ తోటలో ఆదివారం జరిగింది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శ్రీకాకోళపు శివరామ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కార్తీక మాసంలో జరిగే వన సమారాధనలు మ నలో ఐక్యతను చాటడం జరుగు తుందన్నారు. అధ్యక్షులు కోట్ల కామేశ్వరరావు మైలవరపు శ్యామలరావు, గ్రంధి పద్మ వచ్చిన వారికి భోజన ఏర్పాట్లు చేశారు. కార్యదర్శి సత్య వరపు సత్యనారాయణ, కన్నే గొల్ల రవికాంత్, పాగోలు శ్రీదేవి, కోసాధికారి మండవల్లి శివ,కొత్త వెంకట కిషోర్, చెన్న శ్రీ కన్య, ప్రోగ్రామ్ చైర్మన్ వివి నాగేంద్ర కుమార్, విశ్వనాథ్ గుప్త, శిలకర రమేష్, ఊటుకూరి సుభాష్, కూర్మదాసు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు మహిళ చట్టాలపై అవగాహన సదస్సు

### - మహిళా సమస్యల కొరకు 181 ఉమెన్ హెల్ప్ లైన్ సంప్రదించండి




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** బుధవారం ఉదయం స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న రాజమహేంద్రి మహిళా జూనియర్,డిగ్రీ అండ్ పీ.జీ. కళాశాలలో జిల్లా మహిళా అభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం వారి ఆధ్వర్యంలో దిశా పోలీస్ స్టేషన్ ఎస్సై నాగరత్నం పర్యవేక్షణలో వన్ స్టాప్ సెంటర్ ద్వారా విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్,మహిళ చట్టాల మీద అవగాహన కల్పించారు. రాజమహేంద్రవరం మహిళా రక్షక్ టీం విచ్చేసి కుటుంబంలో మహిళలు శారీరకంగా మానసికంగా, లైంగికంగా, ఆర్థికపరంగా, వేధింపులకు గురి అవుతున్నప్పుడు 181అనే ఉమెన్ హెల్ప్ లైన్ కి ఫోన్ చేసి వారి సమస్యలను తెలియజేయవచ్చని దాని ద్వారా వన్ స్టాప్ సెంటర్ ద్వారా బాధిత మహిళలకు మెడికల్ ఫెసిలిటీ, కౌన్సిలింగ్, పోలీస్ బేస్డ్ సపోర్ట్, లీగల్ సపోర్ట్, టెంపరరీ షెల్టర్ అనే ఐదు రకాలుగా సేవలు కల్పిస్తారని అన్నారు. ముఖ్యంగా మహిళా విద్యార్థులు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నప్పుడు ముందుగా వారి తల్లిదండ్రులకు ఆ ఎదుర్కొంటున్న సమస్య గురించి చెప్పాలి తరువాత 181 నెంబర్ కి ఫోన్ లేదా దగ్గర్లోని పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఆ జరిగిన సంఘటనపై ఫిర్యాదు ధైర్యంగా చేయాలి. అప్పుడు మాత్రమే పోలీసులు ఫిర్యాదు చేసిన మహిళల సమస్యపై తగిన చర్యలు తీసుకొనగలరని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ తేతలి సత్య సౌందర్య మాట్లాడుతూ విద్యార్థులు ప్రమాదం జరగకముందే ప్రతి విద్యార్థి పలు జాగ్రత్తలు తీసుకొని అలర్ట్ గా ఉండాలని ఎటువంటి ప్రలోభాలకి గురి కాకూడదని మనో ధైర్యాన్ని పెంచుకొని స్థిరంగా ఉండి జీవితంలో ముందుకు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దిశా పోలీస్ స్టేషన్ వన్ స్టాప్ సెంటర్ సెంట్రల్ అడ్విన్ జె. సౌజన్య, ఎం. మరియా కుమారి, డి. దివ్య, సిహెచ్ శ్రీదేవి,వి. కుమారి, మహిళా రక్షక సభ్యులు,కళాశాల ఎన్.ఎస్.ఎస్ పి.ఓ వీర వెంకట్రావు,క్లర్క్ కే. సుధారాణి, అధ్యాపకురాలు సాయి కుమారి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు కళాశాల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

### రుడా పరిధి గ్రామాలను సమగ్రమైన

## మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేస్తాం

**- రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ**





**దివాన్ చెరువు, విశ్వం వాయిస్ న్యూస్:** దివాన్ చెరువు చుట్టూ ఉన్న ఆక్రమణలు తొలగించి కంబాల చెరువు తరహాలో అభివృద్ధి చేస్తామని రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి పేర్కొన్నారు. బుధ వారం దివాన్ చెరువు గట్టుపై ఉన్న శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయం లో వేద పండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తాను రుడా చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. వృధా పరిధిలోని 3, స్క్వేర్ కిలోమీటర్లు తోను,10 నియోజవర్గాలు, 4 మున్సి పాలిటీలు, 110 గ్రామాలతో ఉందని అన్నారు. వచ్చే 50 సంవత్సరాలకు అను కూలంగా మాస్టర్ ప్లాన్ తయారుచేసి రుడా అభివృద్ధి చేస్తామని అన్నారు. రాజకీయ పార్టీల అభిప్రాయాలు, ప్రజల అభిప్రా యాల ప్రకారం సమగ్ర అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మరో రెండు సంవత్సరాలలో గోదావరి పుష్కరాలు వస్తాయని దానికి అనుగుణంగా ఏర్పాటు జరుగుతాయని వివరించారు. రాజ మ హేంద్రవరం పరిసర గ్రామాలు కార్పొరేషన్ లో కలిసే అవకాశం ఉన్న దృష్ట్యా అభివృద్ధి చేయడం జరుగు తుందన్నారు. దివాన్ చెరువు చుట్టూ ఉన్న ఆక్రమణలతో తొలగించి చెరువును అభివృద్ధి చెయ్యాలని స్థానికులు కోరారు దానిని పరిశీలిస్తాం, దివాన్ చెరువు చుట్టూ రోడ్డు నిర్మించి దానితోపాటు వాకింగ్ ట్రాక్ నిర్మిస్తామని అన్నారు.రుడా పరిధిలో ఉన్న అన్ని గ్రామాలను మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్ర మంలో దివాన్ చెరువు కూటమి నాయకులు గంగిశెట్టి చంటిబాబు, క్లస్టర్ ఇంచార్జి బుడ్డిగా అప్పారావు,ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ఖండవల్లి లక్ష్మి బత్తుల నాగేశ్వరరావు,నూనె వెంకన్న, భద్రరాజు, పెనుగొండ చిన్ని,పి.నాగు,ఈ లక్ష్మణ్, శ్రీను, పండు, ఘంటసాల బాలగణపతి, సిహెచ్ రాజు, దేవి శివకుమార్, తది తరులు పాల్గొన్నారు.

### కె ఎస్ ఆర్ హాస్పిటల్, మానవత సంస్థల ఆధ్వర్యంలో

## ఉచిత ఎముకుల సాంద్రత పరీక్షలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కె ఎస్ ఆర్ హాస్పిటల్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థల వారి ఆధ్వర్యంలో ఉచిత (బి.ఎం.డి) ఎముకల సాంద్రత పరీక్షలు నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ డాక్టర్ కొమ్మా శ్రీనివాస్, డాక్టర్ సుస్మితలు శిబిరంలో పాల్గొన్న వారం దరికీ ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.45 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ పరీక్షలు నిర్వహించు కోవాలని, మహి ళలు అధిక పోషక విలువలు ఉండేలా పాలు పండ్లు మొదలగు వాటిని తీసుకోవాలని వారు కోరారు. ప్రతిరోజు శరీరానికి 20 నిమిషాల పాటు సూర్య రశమి తగిలేలా చూసు కోవాలని సూచించారు. కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఉప్పల శ్రీను, కోశాధికారి సాయిబాబా, కన్వీనర్ బి.ఎస్.ఎన్ మూర్తి, జాయింట్ సెక్రెటరీ బి. అప్పారావు, ఈసీ మెంబర్ తమ్మా రవి, సహకార కమిటీ చైర్మన్ మురళి, సలహాదారులు ఎం.వి ధర్మారెడ్డి, సభ్యులు ఏ శ్రీనివాసరావు, లయన్ నిప్పన్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.కె. ఎస్. ఆర్ హాస్పిటల్ తరపున ఎం.డి. కొమ్మా ఉజ్వల్ సహ కారం అందించారు.

### భాస్కర్ నగర్ ల్యాండ్ మాఫియాపై

## కఠిన చర్యలు తీసుకోవాలి

**నకిలీ డాక్యుమెంట్లు తయారీపై పోలీసులకు ఫిర్యాదు**
**నవీన్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ అధినేత కాశి నవీన్‌కుమార్**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరం స్థానిక భాస్కర్ నగర్‌లో ల్యాండ్ మాఫియాపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, నవీన్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ అధినేత కాశి నవీన కుమార్ విజ్ఞప్తి చేసారు. నకిలీ డాక్యుమెంట్లు తయారు చేసి స్థలాలు అమ్మకాలు చేస్తున్న, కబ్జా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అసెంబ్లీ సాక్షిగా రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందన్నారు. ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో బుధ వారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2020లో రాపాక నాగేశ్వరి అనే ఆసామి దగ్గర అగ్రిమెంట్ చేసుకుని నవీన్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ పేరుతో అపార్ట్మెంట్ నిర్మించడం జరిగిందని, భాస్కర్ నగర్ లో ప్లాట్ నెంబర్ 31లో ఉన్న భూమిని చాత్రగడ్డ భాస్కరరావు వారసుల తాను వద్ద కొనుగోలు చేయడం జరిగిం దన్నారు. 2002లో తాను అపార్ట్‌మెంట్ నిర్మాణం చేసిన స్థలానికి సంబంధించి గోలకోటి నాగేశ్వరరావు అనే వ్యక్తి నకిలీ డాక్యు మెంట్లు తయారు చేసి కబ్జా చేయడానికి ప్రయత్నించినట్టుగా ఇప్పుడు తన దృష్టికి వచ్చిందన్నారు. తాను స్థలాన్ని డెవలప్‌మెంట్‌కు తీసుకున్నప్పుడు ఎటువంటి వివాదాలు లేవని, లీగల్ ఓపిని యన్‌తో పాటు మున్సిపాలిటీ, సహకార శాఖల నుంచి కూడా ఎన్‌ఓసిలు తీసుకున్నామని, బ్యాంకు రుణాలు కూడా మంజూరయ్యారని, 50-50 రేషి యోలో ఫ్లాట్లు విక్రయించామని వివరించారు. అపార్ట్మెంట్ నిర్మించే సమయంలో న్యాయ పరమైన సలహాలు తీసుకున్న తర్వాతే అనుమ తులకు వెళ్లడం జరిగిందన్నారు. 319/2002 పేరుతో నకిలీ డాక్యుమెంట్ తయా రుచేసిన గొలకోటి నాగేశ్వరావుపై న్యాయ పరమైన చర్యలు తీసుకుంటామని, దీనిపై ఇప్ప టికే త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. తనతో పాటు తనకు స్థలం అగ్రి మెంట్ చేసిన నాగేశ్వరి కూడా పోలీసులకు ఫిర్యాదు చేస్తారని పేర్కొన్నారు. ఇప్పుడు ఆ డాక్యుమెంట్లు తాను సంపాదించానని, వాటిని రద్దు చేసే వరకు న్యాయ పోరాటం చేస్తానని వెల్లడిరచారు. భూ కబ్జాల వెనుక ఎవరూ ఉన్నా కఠిన చర్యలు తీసుకోవాలని కాశి నవీన్ ప్రభు త్వానికి విజ్ఞప్తి చేసారు. భూ కబ్జా భాగోతాలపై రెవిన్యూ, పోలీసు చట్టపరంగా చర్యలు తీసు కుంటే తమకేమీ అభ్యంతరం లేదని స్పష్టం చేసారు.




### ఆరోగ్యకరమైన జీవనం..

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించాలి








- ప్రకృతి ఉత్పత్తుల ద్వారానే మనిషి ఆరోగ్యం
- గో ఆధారిత ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు
- ప్రకృతి వ్యవసాయకృషి విధాన ప్రచార సాధకులు పద్మశ్రీ సుభాష్ పాలేకర్ పిలుపు

**దివాన్ చెరువు, విశ్వం వాయిస్ న్యూస్:** భావితరాలు ఆరోగ్యకరమైన జీవనం సాగించాలంటే ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించాలని ప్రకృతి వ్యవసాయ కృషి విధాన ప్రచార సాధకులు పద్మశ్రీ సుభాష్ పాలేకర్ పిలుపు ఇచ్చారు. రాజ మహేంద్రవరం రూరల్ దివాన్ చెరువు లోని డిబివి రాజు టౌన్ షిప్ లోని శ్రీరాజేశ్వరి కళ్యాణ మండపంలో విజయ రామ్, శివప్రసాదం గానుగ అధినేత శివప్రసాద్ ఆధ్వర్యంలో భావితరాల కోసం గో ఆధారిత ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పద్మశ్రీ సుభాష్ పాలేకర్ మాట్లాడుతూ ఎరు వులు విపరీతంగా వ్యవసాయంలో వినియో గించడం వలన ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మన పూర్వీకులు అవలంబించిన సేంద్రియ ఎరువులు ఆవు పెంట ఇతర ప్రకృతి ఎరువులను వినియోగించడం వలన ఆరోగ్యకరమైన పంట లభిస్తుందని అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటను తినడం ద్వారా మనిషి ఆరోగ్య కరంగా జీవించవచ్చునని అన్నారు. బిజెపి కేంద్ర నాయకులు సోము వీర్రాజు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారానే లాభ సాటి దిగుబడితో పాటు ఆరోగ్యకరమైన జీవనం సాగుతుందని అన్నారు. వ్యవసాయంలో ఎరువుల వాడకాన్ని తగ్గించి ప్రకృతి ఎరువులను వినియోగించాలని సూచించారు. విజయ్ రామ్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం విశిష్టత నేటి సమాజానికి అవసరమని అన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పిం చారు. అంబటి శివప్రసాద్ మాట్లాడుతూ వాతా వరణం లో వస్తున్న మార్పులు దానికి అనుగుణంగా వ్యవసాయం పంటలలో మా ర్పులు చేసుకోవాలని సూచించారు. ప్రపంచ దేశాలలో అన్నిటికంటే భారతదేశంలోనే ప్రకృతి వ్యవసాయం చేసే వనరులు ఎక్కువగా ఉన్నాయని ఋతుపవనాల ఆధారంగా దేశంలో సారవంతమైన భూమి ఏర్పడిందని వివ రించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వర్మ మాట్లా డుతూ ప్రకృతి రైతులు పాటించవలసిన జాగ్రత్తలు, అధిక దిగుబడులకు తీసుకోవలసిన చర్యలను వివ రించారు. ఈ అవగాహన సదస్సులో తెలుగు రాష్ట్రా లకు చెందిన ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు. ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు పంట దిగుబడలకు కావలసిన పుస్తకాలను, కరపత్రాలను పంపి ణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రకృతి వ్యవ సాయ రైతులు పాల్గొని వ్యవసాయంలో మెలకువలు నేర్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవ సాయంలో ఉపయో గించే విత్తనాలు పిండి పదార్థాలను స్టాల్స్ ఏర్పాటు చేశారు.

## పెంటగట్ల పవణ్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకుని రక్తదాన సేవలు







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మణి అన్న బ్లడ్ ఆర్మీ సేవ సంస్థ ఆధ్వర్యంలో పెంటగట్ల పవణ్ కళ్యాణ్ 3వ పుట్టినరోజును పురస్కరించుకుని రాజమహేంద్రవరం స్థానిక దానవాయిపేట జక్కంపూడి బ్లడ్ బ్యాంక్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు.పలువురు రక్తదాతాలు స్వఛం ధంగా వచ్చి రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మణి అన్న బ్లడ్ ఆర్మీ సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పెంటగట్ల మణికుమార్ మాట్లాడుతూ ఈ రక్తదానం శిబిరం ముఖ్య ఉద్దేశం తలిసేమియ పిల్లలకు , గర్భిణీ స్త్రీలకు, డయాలిసిస్ రోగులకు, ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులకు , యాక్సిడెంట్స్ గురైన వ్యక్తులకు , అత్యవసర పరిస్థితుల్లో బ్లడ్ అవసరం ఉన్నా వ్యక్తులకు సకాలంలో రక్తం అందించడమే ఈ క్యాంపు ముఖ్య ఉద్దేశం అని అన్నారు.ఇప్పటి వరకు 5380 పైగ ప్రాణాలును కాపాడిన ఒకే ఒక్కడు పెంటగట్ల మణికుమార్ ఎన్నో ప్రాణాలను కాపాడుతున్నడు రాజమండ్రి లోనే కాక ప్రక్క రాష్ట్రాలలో జిల్లా పరిసర ప్రాంతాల్లో ఎవరికైనా రక్తం అవసరం ఉంది అంటే మెదట గుర్తుకు వచ్చే వ్యక్తి అతడే తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం కోండగుంటూరు గ్రామానికి చెందిన మణి అన్న బ్లడ్ ఆర్మీ సేవ సంస్థ ఫౌండర్ పెంటగట్ల మణికుమార్, ఎవరికైనా రక్తం కావాలని తెలిసిన వెంటనే అక్కడ ప్రత్యక్షమై క్షణాల్లో రక్తం అందించి ప్రాణదాత అవుతాడు. ఇప్పటిదాక 35 సార్లు రక్తదానం చేయడమే కాకుండా దాదాపు 5380 వేల మందికి పైగా రక్తం అందించిన ఘనత పెంటగట్ల మణికుమార్ కు దక్కింది. ఆపదలో ఉన్న వారికి రక్తం సకాలంలో అందిస్తే ఒక కుటుంబాన్ని నిలబెట్టడం సాధ్యం అవుతుందనే స్పృహ ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు. ఆరోగ్యంగా ఉన్న యువతీ యువకులు ప్రతి మూడు నెలలకోసారి రక్తదానం చేయవచ్చు అని తద్వారా ఆరోగ్యవంతులుగా ఉండడమే కాకుండా ఉత్సా హవంతులుగా పనిచేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో లోకా మల్లేశ్వరరావు,కుండా కృపవరం ,కింతాడి రాము, కురపాటి వీరబాబు,కశిరెడ్డి శివ ,కుచిపూడి ఆనంద్ కుమార్, జక్కంపూడి బ్లడ్ బ్యాంక్ సిబ్బంది విజయ్,రమణ తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు భవిష్యత్తు భావితరాలుకు బంగారులు



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట ప్రాజెక్టు రాయవరం మండలం మాచవరం సెక్టారు సోమేశ్వరం గ్రామంలో బుధవారం సిడిపిఓ గజలక్ష్మి ఆధ్వర్యంలో కిశోర వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్టారు సూపర్ వైజార్ వి. విష్ణుకుమారి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్యవివాహాలు వల్ల జరిగే అనా ర్థాలు గురించి వివరించారు. అమ్మాయిలు చదువు కోవడం వల్ల కుటుంబాన్నికి, సమా జానికి ఉపయోగపడే ప్రయోజనాలు గురించి వివరించారు.అలానే ఆడవాళ్లు కి రుతు క్రమం జరిగే సమయంలో పరిశుభ్రత గురించి తెలియజేస్తూ తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేసారు. నివసిస్తున్న ఇల్లు, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ భారి ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిశోర బాలికలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ



**దేవరపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :**దేవరపల్లి, గోకవరంబాల్య వివాహాలకు వ్యతిరేకంగా అంగన్‌వాడీలు బుధవారం ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని కె.నాగలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం, నేరం అన్నారు. బాల్య వివాహాలు, బాలికల రక్షణ ఆరోగ్యం, అభివృద్ధికి ఆటంకం కాకుండా వారి కలలను సా కారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు బాల్య వివాహం జరగడానికి చేసిన ఏ ప్రయత్నాన్నైనా పంచాయతీ, ప్రభుత్వ అధికారులకు తెలియజేయాలన్నారు. 'బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి తమ వంతు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఎపిఎం మెంబర్స్ నాగలక్ష్మి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, విజయశాంతి పాల్గొన్నారు.



# నరసన్న ఆలయ సమస్యలు పురందేశ్వరి దృష్టికి తీసుకువెళతా : రొంగల



**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ సమస్యలను ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి దృష్టికి తీసుకెళ్లి ఆలయ అభివృద్ధి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని భారతీయ జనతా పార్టీ ఓబిసి రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్ అన్నారు. బుధవారం బిజెపి ఓబి సి రాష్ట్ర అధ్యక్షులు గోపి శ్రీనివాస్ నరసన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోపి శ్రీనివాస్ మాట్లాడుతూ నరసన్నను దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని, నరసన్న ఆలయ అభివృద్ధి సమస్యలు మహేంద్రవరం పార్ల మెం టరీ సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరితో మాట్లాడి అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అనంతరం ఎన్డీఏ నాయకులు గోపి శ్రీనివాస్ కు పూలమాలవేసి సాల్వాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు తనకాల నాగేశ్వరరావు, తెలగంశెట్టి శ్రీనివాస్, రొంగల శ్రీనివాస్, కర్రీ వీర గణేష్, కటకం చలం, బదిరెడ్డి దొర, ఇసుకపల్లి రాజారావు, కామిశెట్టి దొరబాబు, తనకాల బాబు, చింతల కన్నారావు, పెనకటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై ప్రభుత్వం భరోసా కల్పించాలి



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్:** సమాచార హక్కుచట్టంపై ప్రభుత్వం సామాన్య ప్రజలకు భరోసా కల్పించాలని బత్తుల మహేష్ గౌడ్ పిలుపునిచ్చారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ లోని సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ కార్యాలయంలో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ కాల క్రమేణ ఆర్టీఐ యాక్ట్ చట్టం అంతరించిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం సమాచారాన్ని వెల్లడిం చరు కారణం సక్రమంగా జర గాల్సిన పనులు అడ్డదారిలో జరుగు తున్నాయని ఆరో పించారు. ప్రభుత్వ పాల నలో పారదర్శకత అధికార యంత్రాంగంలో జవా బుదారి తనంతో ప్రజలు కోరిన సమాచారాన్ని 30 రోజుల కాలంలో సమాచారం ఇవ్వాలని కోరారు. ఆయా శాఖల పౌరసమాచార అధికారులతో జిల్లా కేంద్రంగా కమిషన్ కోర్టును ఏర్పాటుచేసి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కేసుల విచారణ ప్రక్రియ నిర్వహించి దరఖాస్తుదారుడు కోరిన సమా చారాన్ని అందించాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు గంగా ప్రియ రెడ్డి,లక్ష్మి ప్రియ యాదగిరి గౌడ్, వి.ద యాకర్ రెడ్డి,జి. కుమార్ యాదవ్, లగ్గాని శ్రీనివాస్ గౌడ్, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పాలం పిలుస్తుంది కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన: మల్లికార్జున రావు



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రైతులు వ్యవసాయాన్ని లాభసాటిగా మలిచేందుకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచు కోవాలని ఏడిఏ మల్లికార్జునరావు అన్నారు. బుధవారం బూరుగుపూడి గ్రామంలో "పొలం పిలుస్తుంది" కార్యక్రమంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. ఉద్యానశాఖ అధికారిణి రిణి మాట్లాడుతూ వ్యవసాయంలో ఎరువులు, పురు గు మందుల వాడకాలు తగ్గించి, ప్రకృతి వ్యవసాయం విధానంలో తక్కువ పెట్టుబడితో క్రిమి కీటకాల నివారణకు నిమ్మ, కోడి గుడ్డుతో రసాయాన్ని తయారు చేసిన రైతులకు అవ గాహన కల్పిం చారు. అదేవిధంగా ఆత్మ బిటిఎం రాజ శేఖర్ రైతులకు ప్రభుత్వం ఇస్తున్న రైతులను వివరించి వాటిని సద్వినియోగం చేసు కోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు కంటే నాగ కేశవరావు, డాక్టర్ అడపా శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారులు మల్లికార్జునరావు, గౌరీదేవి, బి స్రవంతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అవయవ దానంపై ప్రచారోద్యమం అవసరం



**నల్లజర్ల, విశ్వం వాయిస్ :** నల్లజర్ల అవయవదానంపై పెద్ద ఎత్తున ప్రచార ఉద్యమం నిర్వహిస్తామని అవ యవదాత, ఎపి వైద్య ఉద్యోగుల సంఘం నేత జివివి. ప్రసాద్ వెల్లడించారు. నల్లజర్ల పిహెచ్‌సి ఆవరణలో జాతీయ అవయవదాన దినోత్సవం సందర్భంగా బుధవారం స్వచ్ఛంద సేవా సంస్థ ఆమెన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రసాద్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ అవయవదానంపై ప్రజల్లో నెలకొన్న అపోహలు తొలగిస్తూ విస్తత ప్రచారం నిర్వహించనున్నామని తెలిపారు. అవయవదాత ప్రసాద్‌ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎస్ఐ రమేష్ అన్నారు. అవయవదానంతో పాటు ప్రజలకు ప్రచార అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ప్రధానమన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ తెల్లం గంగాధరరావు, డాక్టర్ మహ్మద్ సిరాజుద్దీన్ మాట్లాడారు. శ్రీ చైతన్య విద్యా సంస్థ ప్రిన్సిపల్ ఆర్.వెంకటేశ్వరరావు తమ సంస్థ తరపున పిహెచ్‌సికి కంప్యూటర్ యుపిఎస్ అందించారు. ఆమెన్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇవాంజలిన్ అశోక్ పిహెచ్‌సికి నాణ్యమైన మందులను అందజేశారు.

# నెలవారి నేర సమీక్షా సమావేశం



**రౌడీ షీటర్లు మరియు పాత ముద్దాయిల పై ప్రత్యేక నిఘా ఉంచాలి**

**ప్రాపర్టీ కేసుల నియంత్రణలో ప్రత్యేక చొరవ చూపాలి**

**తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఐ.పీ.ఎస్.,**



**తూర్పుగోదావరి, విశ్వం వాయస్ న్యూస్:** విజిబుల్ పోలీసింగ్ మరియు రాత్రి గస్తిని మరింత బలోపేతం చేసి, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పెంచాలి. తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ శ్రీ డి. నరసింహ కిషోర్ ఐ.పీ.ఎస్., తూర్పుగోదావరి జిల్లా పోలీస్ కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎస్ప డి. నరసింహ కిషోర్ ఐ.పి.ఎస్., జిల్లా పోలీస్ అధికారులకు నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించినారు. నెలవారీ నేర సమీక్షా సమావేశం లో అధికారులకు ఈ క్రింది సూచనలు ఇచ్చినారు. బహిరంగ మద్యపానం, డ్రంక్ అండ్ డ్రైవ్ పై ముమ్మరంగా తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేయాలి. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా రిఫ్ రాఫ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. పోలీస్ శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా ప్రతి ఒక్కరు విధులు నిర్వర్తించాలి. పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు. డయల్ 112 కు వచ్చే కాల్స్ కు తక్షణమే స్పందించి, వెను వెంటనే నేర స్థలానికి చేరుకొని సమస్యను పరిష్కరించాలి. నాటు సారా, గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి దాడులు చేయాలని ఆదేశించారు. జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి ఆయా ప్రాంతాలలోని ప్రజల నుండి సమాచారం తీసుకుని దాడులు నిర్వహించాలని ఆదేశించారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి అత్యధిక ప్రాధాన్యతతో ఆచూకీ కనుగొని వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకోవాలి. సైబర్ భద్రత, రోడ్డు భద్రత, మహిళా భద్రత మరియు ఇంటి భద్రతపై ప్రతిరోజు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ (లా అండ్ ఆర్డర్) శ్ అల్లూరి వెంకట సుబ్బరాజు అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) ఎన్.బి.ఎం మురళీకృష్ణ ఇన్స్పెక్టర్( ఎస్ బి) ఏ. శ్రీనివాసరావు ఇన్స్పెక్టర్( డి సి ఆర్ బి) పవన్ కుమార్ రెడ్డి జోనల్ డిఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఫుట్ పెట్రోలింగ్ నిర్వహణ





**ఏలూరు, విశ్వం వాయస్ న్యూస్:** ఏలూరు డిఎస్పీ డి శ్రావణ్ కుమార్ ఆదేశాలపై ఏలూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు ఏలూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ ను వారి సిబ్బందితో స్టేషన్ పరిధిలో ఫుట్ పెట్రోలింగ్ ను నిర్వహించినారు ఈ కార్యక్రమంలో త్రీటౌన్ ఇన్స్పెక్టర్ 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పబ్లిక్ ప్లేసుల్లోనూ కాలేజీల వద్ద బస్టాండ్ ల వద్ద ఆకతాయిలు మహిళలను వేధించకుండా గస్తీ తిరిగినారు కొంతమంది విద్యార్థులు సహేతుకమైనటువంటి కారణాలు లేకుండా పార్కుల్లోనూ స్కూళ్లు వద్ద కాలేజీలు వద్ద ఉండడాన్ని గమనించి వారి అందరికీ కౌన్సిలింగ్ నిర్వహించినారు. స్కూల్లో వద్ద కాలేజీల వద్ద బస్టాండ్ వద్ద ఎవరైనా ఆకతాయి వేదింపులకు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, అభయ సిబ్బందితో ప్రత్యేక గస్తి చేపట్టినట్లు. విద్యార్థులు పోలీస్ కేసుల్లో ఇరుక్కుంటే వారి బంగారు భవిష్యత్తు నాశనమవుతుందని భవిష్యత్తులో వారికి ఉద్యోగ అవకాశాలను కోల్పోతారని విదేశాలకు వెళ్లాలన్న వారికి పాస్ పోర్ట్ లు మంజూరు కావని కౌన్సెలింగ్ నిర్వహించారు. విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రుల యొక్క ఆశయ సాధన కొరకు కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని విద్యార్థులకు ఏలూరు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు హితవు పలికినారు.

# అభయ రక్షక మహిళా దళం గస్తీ





**ఏలూరు, విశ్వం వాయస్ న్యూస్:** ఏలూరు జిల్లా ఎస్పీ ఆదేశాలపై జిల్లా ఏలూరు జంగారెడ్డిగూడెం పోలవరం, నూజివీడు సబ్ డివిజన్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో అభయ రక్షక మహిళా దళం వారు ఈ రోజు అనగా 27.11.2024 వ తేది నాడు గస్తీ లు నిర్వహించినారు ఏలూరు జిల్లా పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో గస్తీ నిర్వహణ: ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ ప్రతాప్ శివ కిషోర్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెం, పోలవరం సబ్ డివిజన్లలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో గస్తీ నిర్వహణ. మహిళలపై ఎటువంటి అఘాయిత్యాలు జరగకుండా గస్తీపై దృష్టి. గస్తీ చేపట్టిన ప్రదేశాలు: స్కూల్ లు కాలేజీ లు పార్కు వద్ద పబ్లిక్ ప్రదేశాలు, బస్టాండ్లు రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాలు. ఆకతాయిలు మహిళలపై వేధింపులకు పాల్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు. అభయ రక్షక మహిళా దళం ప్రత్యేక బాధ్యతలు: మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేయబడిన అభయ రక్షక దళం సిబ్బంది: అవసరమైన ప్రాంతాల్లో ప్రత్యక్ష పర్యవేక్షణ. మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 సేవలు:

డయల్ 112 సర్వీస్ ద్వారా: పది నిమిషాల్లో బాధితులకు సత్వర రక్షణ. ప్రత్యేక దళం బాధితులకు మద్దతు అందించే విధానం.

మహిళలలో భరోసా కల్పన: మహిళా సిబ్బంది ప్రజలకు మరియు విద్యార్థినిలకు భరోసా కల్పిస్తూ: అవగాహన కార్యక్రమాలు. పోలీసులు సమర్థంగా స్పందిస్తారన్న నమ్మకాన్ని పెంపొందించడంలో చొరవ. మహిళల రక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు: జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అభయ రక్షక దళం, మహిళల భద్రతను చూరగొనడంలో కీలక పాత్ర పోషిస్తోంది.





## సంగీత పాల్ అధ్యక్షతన

# నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ సమావేశం



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ :** మండపేట పెద్ద కాలువ వంతెన వద్ద ఉన్న ఏసుక్రీస్తు మహిమ ఆవరణం చర్చిలో బుధవారం సంగీత పాల్ అధ్యక్షతన నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ ఫౌండర్ ప్రెసిడెంట్ శ్యామ్ పాల్ , నార్త్ ఈస్ట్ ఇంచార్జ్ నందకుమార్ గురుంగ, పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్యామ్ పాల్ మాట్లాడుతూ క్రైస్తవ మతంలో ఉన్నటువంటి అనేక సంఘాలను ఒకే తాటిపై తీసుకువచ్చి తద్వారా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో స్థాపించిన సంస్థ ఈ నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ అని ఆయన అన్నారు ఈ సంస్థ దేశంలోని 28 రాష్ట్రాలలో నడపబడుతుందన్నారు. దీని ద్వారా ప్రభుత్వం నుండి ఏ పథకాలు వస్తున్నాయి వివరించడం అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు అందే విధంగా చూడటం జరుగుతుందన్నారు. నందకుమార్ మాట్లాడుతూ సంస్థ ద్వారా అనేక స్కూల్ లు, కాలేజీలు నడపడం జరుగుతుందని పేద విద్యార్థులకు అనేక మందికి వీటిలో సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. సేవా దృక్పథం , విద్య, వైద్య రంగాలలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ సహాయ పడుతుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో రెవరెండ్ బిషప్ సంజయ్ ఆనంద్, ఎన్ సీ సీ జార?ండ్ ప్రెసిడెంట్ సాల్మన్ రాజ్ , నేషనల్ వైస్ ప్రెసిడెంట్ బ్యుల, ప్రశాంత్ కుమార్ బత్తుల, తదితరులు పాల్గొన్నారు.

# CINEMA NEWS సినిమా వార్తలు



సినీ వాయిస్ CINEMA

## పరువాలతో కుర్రకారు గుండెల్లో చిచ్చు పెట్టేస్తున్న ప్రకృతి పావని

ఘాటు అందాల షోతో కుర్రకారు గుండెల్లో సెగలు పుట్టించేస్తోంది ప్రకృతి పావని. ఫొటో షూట్‌లో హాట్ హాట్ గా ఫొజులిస్తూ .. రెచ్చిపోతుంది. రోజు రోజుకు గ్లామర్ డోస్ మరింత పెంచేస్తుంది. తాజాగా సోషల్ మీడియా వేదికగా షేర్ చేసిన ఈ పిక్స్ వైరల్ అవుతున్నాయి. అందాల విందుతో కుర్రకారు హృదయాలను కొల్లగొట్టేస్తోంది ప్రకృతి పావని అందాల ప్రదర్శనలో ఈ బ్యూటీ ఏమాత్రం తగ్గడం లేదు ఫొటో షూట్‌లతో సోకులన్నీ ప్రదర్శించేస్తూ చిత్తు చేస్తుంది. తాజాగా సోషల్ మీడియా వేదికగా షేర్ చేసిన ఈ పిక్స్ వైరల్ అవుతున్నాయి. ముద్దుగుమ్మ అందాల షోకు నెటిజన్లు ఫిదా అవుతూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ప్రకృతి పావని ఢిల్లీ యూనివర్సిటీ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. మోడల్‌గా కెరీర్‌ను ప్రారంభించిన ఈ బ్యూటీ తక్కువ కాలంలోనే గుర్తింపు తెచ్చుకుంది సోషల్ మీడియాలో ఈ బ్యూటీ తెగ యాక్టివ్‌గా ఉంటూ తెగ సందడి చేస్తోంది. చిన్న వయస్సులోనే ఈ బ్యూటీ ఇన్ స్టాగ్రామ్‌లో విపరీతమైన క్రేజ్‌ను సొంతం చేసుకుంది ఎప్పటికప్పుడు తన పిక్స్ షేర్ చేస్తూ నెటిజన్లను ఫిదా చేస్తోంది. తాజాగా షేర్ చేసిన పిక్స్ వైరల్ అవుతున్నాయి. ముద్దుగుమ్మ అందాల షోకు నెటిజన్లు ఫిదా అవుతూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

## మారుతి డైరెక్షన్‌లో రాజా సాబ్

రెబల్ స్టార్ ప్రభాస్ కల్కితో సెన్సేషనల్ హిట్ అందుకున్నాడు. కల్కి 2898 ఏడీ సినిమాతో మరోసారి తన బాక్సాఫీస్ స్టామినా ఏంటో ప్రూవ్ చేసుకున్నాడు. ఐతే నెక్స్ట్ మారుతి డైరెక్షన్‌లో రాజా సాబ్ సినిమాను చేస్తున్న ప్రభాస్ ఆ సినిమాతో మరోసారి తన సత్తా చాటాలని చూస్తున్నాడు. సలార్, కల్కిలాంటి డిఫరెంట్ సినిమాలు చేస్తున్న ప్రభాస్ సడెన్‌గా మారుతి డైరెక్షన్‌లో సినిమా చేయాలన్న ఆలోచన ఎందుకు వచ్చిందో కానీ ఈ సినిమా థ్రిల్లర్ జోనర్‌లో ఆడియన్స్‌ని థ్రిల్ చేస్తుందని అంటున్నారు. కామెడీ మీద మంచి పట్టున్న మారుతి రాజా సాబ్ సినిమాతో నెక్స్ట్ లెవెల్‌కి వెళ్తాడని తెలుస్తుంది. ఐతే సినిమా నుంచి ఇప్పటివరకు కేవలం ఒక గ్లింప్స్ ఇంకా మోషన్ పోస్టర్ మాత్రమే వచ్చాయి. గ్లింప్స్ లో ప్రభాస్ స్టైలిష్ లుక్ ఇంప్రెస్ చేయగా మోషన్ పోస్టర్ ఆడియన్స్ కు షాక్ ఇచ్చింది. మారుతి ఈసారి ఏదో పెద్దగానే ప్లాన్ చేసినట్టు మోషన్ పోస్టర్ చూస్తే అర్థమవుతుంది. ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. సినిమా మీద నిర్మాతలు గట్టి నమ్మకంతో ఉన్నారు. ఐతే సినిమా నుంచి ఇప్పటివరకు వచ్చిన అప్డేట్స్ ఫ్యాన్స్ లో మంచి బజ్ క్రియేట్ చేయగా రాజా సాబ్ టీజర్ కోసం ఫ్యాన్స్ అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రాజా సాబ్ టీజర్ ని కుదిరితే డిసెంబర్ 25 క్రిస్ మస్ కానుకగా లేదా జనవరి 1 న్యూ ఇయర్ సందర్భంగా రిలీజ్ చేయాలని చూస్తున్నారు. ప్రభాస్ రాజా సాబ్ సినిమాతో తెలుగు తెరకు పరిచయం అవుతుంది మాళవిక మోహనన్. మలయాళ భామ అయిన మాళవిక డబ్బింగ్ సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే కానీ డైరెక్ట్ తెలుగు సినిమా ఇదే అవ్వడం విశేషం. థమన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమాపై అంచనాలు కూడా భారీగా ఉన్నాయి. మారుతి ప్రభాస్ కలిసి చేస్తున్న



రాజా సాబ్‌పై ఎక్స్ పెక్టేషన్స్ భారీగానే ఉన్నాయి. మరి వాటికి తగినట్టుగా సినిమా ఉంటుందా లేదా అన్నది చూడాలి. ప్రభాస్ రాజా సాబ్ సినిమాను 2025 ఏప్రిల్ 10న రిలీజ్ లాక్ చేశారు. నెక్స్ట్ సమ్మర్‌కి రెబల్ స్టార్ రాజా సాబ్ ఫ్యాన్స్‌కు సూపర్ ట్రీట్ ఇచ్చేందుకు వస్తున్నాడు.

## డిఫరెంట్ కంటెంట్ 'జీబ్రా'కు బాక్సాఫీస్ వద్ద గుర్తింపు

సత్యదేవ్ ప్రధాన పాత్రలో నటించిన క్రైమ్ థ్రిల్లర్ 'జీబ్రా' ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంటూ, బాక్సాఫీస్ వద్ద తనదైన గుర్తింపు తెచ్చుకుంటోంది. విడుదలైన తొలి రోజు నుంచినే ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తుండగా, ఈ వారం సినిమా థియేటర్లలో మరింత ఉత్సాహంగా ప్రదర్శితమవుతోంది. డిఫరెంట్ కంటెంట్ ఉన్న సినిమాలను చేసే సత్యదేవ్ మరోసారి ప్రేక్షకుల నమ్మకాన్ని గెలుచుకున్నాడు. ప్రేక్షకుల ప్రేమతో పాటు విమర్శకుల ప్రశంసలతో ఈ చిత్రం ముందుకు సాగుతుండగా, మొదట కొన్ని కారణాల వలన పూర్తి స్థాయిలో తన వసూళ్ల సామర్థ్యాన్ని సాధించలేకపోయింది.




ముఖ్యంగా, 'జీబ్రా' విడుదల సమయంలోనే 'అమరన్', 'లక్కీ భాస్కర్' వంటి పెద్ద చిత్రాలు థియేటర్ స్క్రీన్లను ఆక్రమించడం, ఈ చిత్రానికి పరిమిత థియేటర్ల కేటాయింపుకు కారణమైంది. అయితే, ఈ పరిస్థితే త్వరలో మారనుంది. 'అమరన్' మరియు 'లక్కీ భాస్కర్' వంటి సినిమాలు ఈ వీకెండ్ నుంచి ఓటీటీలోకి అడుగుపెట్టనున్నాయి. డిఫరెంట్ కథ, అద్భుతమైన నటన, దృఢమైన కథనంతో రూపొందిన ఈ సినిమా ప్రస్తుతం వేరే స్థాయిలో చర్చకు దారి తీస్తోంది. ప్రదర్శన రోజులు పెరుగుతున్న కొద్దీ 'జీబ్రా'కు వసూళ్లు కూడా స్థిరంగా పెరుగుతున్నాయి.

### శ్రీ ప్రతిభ విద్యాలయ చిన్నారులకు కార్తీకమాస వన విహారయాత్ర



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషరావు ఆదేశాలతో ప్రీ ప్రైమరీ చిన్నారులు సుమారు వందమంది మండలంలోని ఆంధ్ర అరుణాచలం రాచపల్లి అరుణాచలేశ్వర స్వామి వారి ఆలయం సందర్శించి ఉసిరి చెట్టు నీడలో భోజనాలు చేసి శ్రీ రమణ మహర్షి వారి ఆలయం మరియు శ్రీ అపీత కుచంబ సమేత అరుణాచలేశ్వర స్వామి వారి ఆలయాలు సందర్శించి భజనలు, పాటలతో చక్కగా ఆనందించారు. శ్రీ ప్రతిభ విద్యాలయ చైర్మన్ దాసం వరలక్ష్మి మాట్లాడుతూ వనము,అన్నము పరం బ్రహ్మ స్వరూపాలని, వనభోజనాలు మనుష్యులను మానసిక ఒత్తిడులు నుంచి దూరంగా ఉంచుతాయని, ఉసిరి చెట్టు మారేడు చెట్టు రెండు ఉన్న చోట వనభోజనాలు చేస్తే మరీ మంచిది అని పుణ్యప్రదం అని ఇంకా ఆరోగ్యమని,ఆశ్రమ నిర్వాహకులు శ్రీ రమణానంద స్వామి వారికి మరియు చిన్నారుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయినులు సుజాత, వరలక్ష్మి,అనంతలక్ష్మి మొదలగు వారు పాల్గొన్నారు.

### గ్రామ పంచాయితీలో ఇంటి పన్నుల ప్రక్షాళన



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గృహాలకు, వివిధ వ్యాపార సముదాయలకు సంబంధించిన ఇంటి పన్నుల ప్రక్షాళన గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో వేగవంతం చేశారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకుని నవంబర్ 30వ తేదీ నాటికి ఇంటి పనుల యొక్క ప్రక్షాళన పూర్తి చేయాలని, ఆదేశాలు ఉండటంతో వివిధ గ్రామపంచాయతీల పరిధిలో కంప్యూటర్లో ఆన్లైన్ కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నారు. తక్కువ సమయం ఉండటంతో ఎక్కువ మంది కంప్యూటర్ ఆపరేటర్లను ఉపయోగించుకొని, పంచాయతీ పన్నులను పూర్తి స్థాయిలో ఆన్లైన్ చేయటానికి గ్రామపూంచాయతీ కార్యదర్శులు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా బుధవారం చింతూరు గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ కంప్యూటర్లో ఆన్లైన్ పర్యవేక్షిస్తూ వేగవంతంగా పూర్తి చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

## బాల్య వివాహాలు అరికట్టాలి అంటే అందరి సహకారం కావాలి

### చింతూరు ఐసిడిఎస్ సిడిపిఓ విజయగౌరీ






**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** బాల్య వివాహాలు అరికట్టాలి అంటే అందరి సహకారం కావాలి అని చింతూరు సి. డి. పి ఓ. విజయగౌరీ అన్నారు. బుధవారం చింతూరు ప్రభుత్వ జూనియర్ కళ శాలలో విద్యార్థులకు బాల్ వివాహముక్తుభారత్ లైవ్ కార్యక్రమాన్ని విద్యార్థులు చూపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోడీ చేతులామీదుగా బాల్య వివాహల ముక్త్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని లైవ్ తెలికాస్ట్ ద్వారా విద్యార్థులకు చూపించి అవగాహనా కల్పించారు. మహిళా మరియు శిశు అభివృద్ధి సంక్షేమ శాఖ బాల్య వివాహాల అరికట్టాలని, ప్రతి మహిళ అవగాహన చేసుకుని గ్రామాల్లో మన వంతు అవగాహన కలిగించే బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జన కళ్యాణ్ సొసైటి డైరెక్టర్ నాగేశ్వరావు ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఉపాధ్యాయులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నవంబర్ 28, 29, 30, తేదీలలో రాష్ట్రస్థాయిలో అంతర్ జిల్లాల బాలుర అండర్- 14 పోటీలు

### జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అంతర్ జిల్లాల స్కూ ల్ గేమ్ ఫెడరేషన్ కు సంబంధించి రాష్ట్రస్థాయిలో అంతర్ జిల్లాల బాలుర అండర్- 14 పోటీలు స్థానిక బాలయోగి స్టేడియం, బాలుర ఉన్నత పాఠశాల, కిమ్స్ నందు ఈనెల 28, 29, 30 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీ మ జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు ఆర్ మహేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో ఉమ్మడి 13 జిల్లాల బాలుర అండర్ 14 విభాగానికి చెందిన వారు పాల్గొంటారని ఆయన స్పష్టం చేశారు ఈ పోటీలలో గెలుపొం దిన వారికి ప్రథమ, ద్వితీ య తృతీయ, బహుమ తులు ప్రధానం చేయడం జరుగుతుందని, అదేవి ధంగా ఆంధ్రప్రదేశ్ నుంచి గెలుపొందిన వారిని జాతీయస్థాయిలో బాలుర అండర్ 14 విభాగంలో పోటీకీ టీమును ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే సుమారు వందమంది క్రీడాకారులు జిఎంసి బాలయోగి స్టేడి యం కి చేరుకున్నట్లు ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాష వెల్లడించారు.. ఈ మూడు ప్రాంతాలలో క్రీడా పోటీలకు సంబంధించిన ఏర్పాట్లను విద్యార్థులకు భోజన వసతి సౌకర్యాలను జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలు మేరకు పర్యవేక్షించడం జరుగుతోందని డీఈవో తెలిపారు.

### అన్ని దానాల్లోకి రక్తదానం మిన్న..



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** రక్తదానంతో ప్రాణదానం చేయవచ్చునని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. గిరిజన ప్రాంతాల్లో పేదవారికోసం సెలిన్ సోషల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం రమణయ్య పేట శ్రీ కన్వెన్షన్ హాలులో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన మరియు దూర ప్రాంతాల్లో రక్తం అందుబాటులో ఉండకపోవడం వల్ల అనేక మంది ప్రాణాలు పోతున్నాయని ఈ మహత్తర కార్యక్రమం సెలిన్ సోషల్ వెల్ ఫేర్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందన్నారు. ఈ సమస్యను గుర్తించి, రక్తదానం యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసేందుకు ఈ కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొనే ప్రతి రక్తదాతకు సెలిన్ సోషల్ వెల్ఫేర్ సంస్థ తరఫున ఒక సంవత్సరం కాలానికి రూ. 1 లక్ష వరకు ప్రమాద బీమా పత్రం అందజేశారు. సంస్థ వ్యవస్థాపకురాలు సెలిన్ మాట్లాడుతూ, "రక్తదానం చేయడం ద్వారా మనం ఒకరికి ప్రాణదాతలుగా మారుతామన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో రక్తం అందుబాటులో లేకపోవడం ఎంతో బాధాకరమని అందుకే ఈ శిబిరం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచడం ప్రధాన లక్ష్యం" అన్నారు. ప్రజలు ఈ రక్తదానంలో భాగస్వామ్యం కావాలని, రక్తదానం చేసి ప్రాణాలను రక్షించాలని సెలీన్ సోషల్ వెల్ఫేర్ సంస్థ ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

### సంగమేశ్వరాలయంలో ఘనంగా ఆకాశ దీపం కార్యక్రమం



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామ రాజు జిల్లా, కూనవరం మండలం కేంద్రంలో కొలువైయున్న సంగమేశ్వరుని దేవాలయం నందు కార్తీక మాసం ఆఖరి వారం సందర్భంగా ఆకాశదీపం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఈ దైవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు లక్ష్మి నరసింహ శర్మ, కమిటీ మెంబర్లు మాట్లాడుతూ దేవాలయంలో జరిగే కార్యక్రమాల గురించి వివరించారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com